ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




శనివారం 4 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 13
Saturday 4 April 2026 | Vol.No 28 Issue No .13
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణ అగ్రగామి

- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం
- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్








హైదరాబాద్,ఏప్రిల్3 : తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను

మిగతా 2లో..

# గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

- ఎక్స్ వేదికగా స్వాగతించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్3 : తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉద్యోగ

మిగతా 2లో..

# దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి



హైదరాబాద్,ఏప్రిల్3 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి

మిగతా 2లో..



## భారత నౌకాదళ అమ్ముల పొదిలో
# మరో అస్త్రం

- అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం
- విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

మిగతా 2లో..

# కేరళంలో రేవంత్ అబద్దాల ప్రచారం

- ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం
- కెసిఆర్ లాగే అబద్దాల ప్రచారం అందుకున్న రేవంత్
- తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా
- ఇది క్షమించరాని మహాపరాధం... పజలను మోసం చేసే యత్నం
- సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

మిగతా 2లో..



# బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

- బిజెపిలో రాముడి రాజకీయం
- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్

మంచిర్యాల,ఏప్రిల్3 : తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే

మిగతా 2లో..




## రెండో విడత రైతుభరోసాకు
# రంగం సిద్ధం

- పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం
- నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం




మిగతా 2లో..



# మరో మూడు రోజులు పార్లమెంట్

- 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం
- మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

న్యూఢిల్లీ,ఏప్రిల్3 : మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ

మిగతా 2లో..

# గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం
- ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



నారాయణపేట, ఏప్రిల్3 :గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్

మిగతా 2లో..

## కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే
# ప్రజల్లో వ్యతిరేకత

- రేవంత్ రెడ్డి దిగిపోవాలని కోరుకుంటున్నారు
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల,ఏప్రిల్3 : కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం

మిగతా 2లో..

# స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

- ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు
- టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,ఏప్రిల్3 : రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు.

మిగతా 2లో..

# నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు

- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాలు
- వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల



కాకినాడ,ఏప్రిల్ 3 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది.. నేటి నుంచి రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నట్లు మంత్రి నాదెండ్ల

మిగతా 2లో..

# రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

- సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ
- ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా
- ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?
- వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా



న్యూఢిల్లీ,ఏప్రిల్3 : రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం

మిగతా 2లో..

## స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

## నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు

మనోహర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలియజేశారు.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఇక, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం నిల్వ మరియు రవాణా విషయంలో కూడా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసింది. మొత్తం 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు, గోతాల కొరత రాకుండా మిల్లర్లతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. అలాగే ధాన్యం రవాణా కోసం 17,200 లారీలను జీపీఎస్ సదుపాయంతో సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా, ఈసారి రబీ ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు ..

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్ట్‌ల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చద్దా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చద్దాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చద్దా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చద్దా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశ మైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

## దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి

రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

హైదరాబాద్,ఏప్రిల్3 : తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే.. ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్టాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంది అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

## కేరళంలో రేవంత్ అబద్దాల ప్రచారం

హైదరాబాద్,ఏప్రిల్3 : కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్దాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేనని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని అందరికీ తెలుసున్నారు. 2014కి ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయి. దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో మేము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు మొత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది. పూర్తి నిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేసీఆర్ కుటుంబంపై కేసులు పెడతామన్నారు. జైలుకు పంపుతామని, రూ.లక్ష కోట్లు వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకూ ఒక్క కేసులోనూ చర్యలు తీసుకోలేదు. మరి ఆ ఆరోపణలు ఏమయ్యాయి?, దర్యాప్తు ఎక్కడికి పోయింది?. ఇప్పుడు తమ అసమర్థతను దాచుకోవడానికి బీజేపీపై నెపం వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీగా బాధ్యత కాంగ్రెస్‌దే. వేరే వాళ్లపై నెట్టడం కాదు, తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అమలు చేయాల్సిన ప్రజాస్వామ్య బాధ్యతా ఆ ప్రభుత్వానిదే' అని కిషన్ రెడ్డి తెలిపారు.

### భారత నౌకాదళ అమ్ముల పొదిలో

## మరో అస్త్రం

విశాఖపట్నం,ఏప్రిల్3 : భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు. 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు. ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

## మరో మూడు రోజులు పార్లమెంట్

సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఏ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఏ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది.

ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఏ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

## కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం,





పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే మార్పు రావాలనే పరిస్థితి వచ్చిందన్నారు. భాజపా, బీఆర్ఎస్ నాయకులకు తనపై ఉన్న అభిమానానికి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.


# సంపాదకీయం

## ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా ?

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్‌ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్‌ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా-ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

## విశేషంగా ఆకట్టుకున్న “శ్రీ పద పారిజాతం“ (అన్నమాచార్య) కూచిపూడి నృత్య నాటకం





హైదరాబాద్ ఏప్రిల్ 2026 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాధ్ ) : కూచిపూడి నృత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన ప్రఖ్యాత కూచిపూడి నృత్య కళాకారుడు, నాట్య గురువు కీర్తిశేషుడు, పద్మభూషణ్ డాక్టర్. వెంపటి చిన్న సత్యం మాస్టారు కుమార్తె అయిన ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారుని, ప్రముఖ కూచిపూడి నాట్య గురువు, కూచిపూడి శిక్షణా సంస్థ “అభినయ వాణి నృత్య నికేతన్ స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్“ ఫౌండర్, డైరెక్టర్, చావలి. బాలా త్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య నాటకం ‘పద కవితా పితామహుడు‘ అన్నమాచార్య జీవిత చరితం “శ్రీ పద పారిజాలం“ (అన్నమాచార్య) కూచిపూడి నాటక సంప్రదాయాలకు సంబంధించిన అద్భుత నృత్య నాటకోత్సవం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గురువారంనాడు రవీంద్ర భారతి, మెయిన్ హాల్ సైఫాబాద్, హైదరాబాద్ లో గురువు డాక్టర్ వెంపటి చిన సత్యం వేడుక ‘వెంపటి నాట్య మేధ ‘ ను “అభినయ వాణి నృత్య నికేతన్ స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్“ వారసత్వంగా నిర్వహిస్తున్న సందర్భంలో సంస్థ యొక్క 4వ ఎడిషన్ అయిన “శ్రీ పద పారిజాతం “ (అన్నామాచార్య ) కూచిపూడి నృత్య నాటకం లో కళాకారులు నేత్రపర్వంగా, నయనానందకరంగా నృత్యంశాలలో ప్రదర్శించి అలరించి ప్రేక్షకులను వెంకటేశ్వర స్వామి భక్తి స్వాగరంలో విహరింపజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఎస్ ఎన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్ ప్రొఫెసర్ డాక్టర్. అరుణ భిక్షు పాల్గొని నృత్య కళాకారులు అందర్నీ అభినందించి, ప్రశంశించి వారికి మొమెంటోలను ప్రధానం చేశారు. అరుణ భిక్షు మాట్లాడుతూ, నృత్య నాటకాలను ప్రదర్శింప జేసే ప్రయత్నంలో, వెంపటి చిన్న సత్యం మాస్టారు వారసత్వాన్ని విశిష్ట శైలిని (బాణి) ప్రదర్శించడమే బాల త్రిపుర సుందరి లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు. బాల కేవలం రంగస్థల ప్రదర్శననే కాకుండా, వస్త్రధారణ, రంగస్థల రూపకల్పన, సంగీతాన్ని కూడా ఎంతో ప్రతేక శ్రద్ధగా పునఃసృష్టిస్తారన్నారు. అద్భుతమైన ‘శ్రీ పద పారిజాతం‘ నృత్య రూపకాన్ని అందించి అందరి హృదయాలను దోచుకున్న గురువు బాలా త్రిపుర సుందరి కి, అద్భుతంగా రంగాలంకరణ చేసిన అభిరామ్ ని అభినందించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సంధర్భంగా నాట్య గురువు బాల త్రిపుర సుందరి మాట్లాడుతూ, వెంపటి నాట్యమేధ నృత్యంలో సంప్రదాయం, సంస్కృతి, వారసత్వాని అందిపుచ్చుకుని ఈ శ్రీ పద పారిజాతం కూచిపూడి నృత్య నాటక రూపకాన్ని 50 మంది కళాకారులతో నిర్వహించామని తెలిపారు. ప్రతి ఏటా ఒక నృత్య నాటకం ప్రదర్శనలో భాగంగా గతంలో రుక్మిణీ కల్యాణం, క్షీరసాగర మధనం అలాగే హర విలాసం యొక్క ప్రసిద్ధ నృత్య నాటకాలు (నృత్య నాటికలు) ప్రదర్శించామని తెలిపారు. ఈ సంవత్సరం వెంపటి మాస్టర్ ప్రదర్శనల నుండి ఒక అరుదైన రత్నం వంటి ‘శ్రీ పద పారిజాతం‘ (అన్నామాచార్య ) ను తన దర్శకత్వంలో ప్రదర్శించామని తెలిపారు. ఈ కూచిపూడి నాట్య వైభవంలో వివిధ తరాల విద్యార్థులను, స్థానిక కళాకారులను నిష్ణాతులైన వారిని ఒకచోట చేర్చుతుంది. సంగీతకారులు,కళాభిమాలు అలాగే బాల ప్రత్యక్ష శిష్యులను, శ్రేయోభిలాషులను బంధుమిత్రులను ఒకచోటికి చేర్చింది.




## కలెక్టరేట్‌లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్రా); శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆర్డీవో రత్న కళ్యాణి పాల్గొన్నారు. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి అధికారులు, పలువురు కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధికారులు నాయకులు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జిల్లా కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 03,(విజన్ ఆంధ్రా); ఈ నెల 6 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బాసర పర్యటన నేపథ్యంలో, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రాత్రి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సంబంధిత ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బాసర చేరుకున్న నుంచి, ఆలయానికి చేరుకొని, పూజలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, తిరిగి వెళ్లేవరకు వివిధ శాఖల అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. హెలిప్యాడ్, ఆలయం లోపల, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేయాలన్నారు. ఆలయాన్ని పూలతో అందంగా ముస్తాబు చేయాలని వివరించారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సంబంధిత ఉద్యోగులు, సిబ్బందికి, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై అంతర్గత శాఖాపరమైన ఆదేశాలు తక్షణమే జారీచేయాలని తెలిపారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ, ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, బాసర ఆలయ ఈవో విజయరామారావు, డిపిఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి ప్రభాకర్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

నిజామాబాద్ ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రభావశీలిగా నిలిచారని కొనియాడారు. ఆనాటి దేశముఖ్ ల అసంబద్ధ పాలనకు వ్యతిరేకంగా అత్యంత ధైర్య సాహసాలతో పోరాటం జరిపారని గుర్తు చేశారు. కొమురయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణాలో అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు జరిగాయని, ఈ ఉద్యమాలకు దొడ్డి కొమురయ్య పోరు పటిమ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మహనీయుల కృషిని స్మరించుకునేందుకు, నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలనే ఆకాంక్షతో ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను



అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. మహనీయులు చూపిన బాటలో నడుస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడడమే మనం వారికి అందించే నిజమైన నివాళి అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు లక్ష్మణ్, దేవన్న, షేక్ హుస్సేన్, బంగారు సాయిలు, నరాల సుధాకర్, రాజేశ్వర్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంజా వినియోగం పై ఉక్కుపాదం

**జిల్లా వ్యాప్తంగా గాంజా గస్తీ కార్యక్రమం**
**కిరాణా దుకాణాలు, పాన్ షాప్ ల పై దాడులుడగాంజా అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా**
**మత్తు పదార్థాలపై రాజీ లేదు గాంజా కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటాం**
**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్**

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 03,(విజన్ ఆంధ్రా); జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు గాంజా వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గాంజా వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా గాంజాగస్తీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్. హెచ్. ఓ లు,పోలీస్ సిబ్బంది కిరాణా దుకాణాలు, పాన్ దుకాణాలు,అనుమానాస్పద ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు (రైడ్లు)




చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు గాంజా వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గాంజా, మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు, యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని వివరించారు. ముఖ్యంగా యువత గాంజా వంటి మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే, ఎవరైనా గాంజా విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుందాం

**చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఛైర్మన్ మేడిపల్లి సత్యం.**
**బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ..**
**హాజరైన పోలీస్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్, ఆర్డిఓ ,దళిత సంఘాల ప్రతినిధులు.**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర ): ఈనెల 5వ తేదీన కరీంనగర్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 119 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరపున జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఛైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన జరగనున్న మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియాతో మాట్లాడుతూ.... ఈనెల 5వ



తేదీన కరీంనగర్ సివిల్ హాస్పిటల్ పక్కన జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు అధికారులు ప్రజాప్రతినిధులు దళిత సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో మును పెన్నడు జరగని విధంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవాలను నిర్వహించుకుందామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీన భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసమని మహనీయులు పుట్టింది ఏప్రిల్ మాసంలోనేనని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన దళితులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు..

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ..



సూర్యాపేట ఏప్రిల్ 03:(విజన్ ఆంధ్ర): సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా శుక్రవారం ఆయనకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకమని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య ఆశయాలు నేటికీ ప్రసంగించు కుంటున్నామని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ సందర్భంలో యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకం దార్ల కుటుంబంలో జన్మించారు, తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమి కోసం భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డిటిడిఓ శంకర్ వివిధ సంఘాల నాయకులు జి. సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి, చిన్న శ్రీరాములు,వి. సత్యనారాయణ, హుస్సేన్, రాజయ్య, లింగయ్య, పి. గామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు సంబంధిత అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ను కొనియాడిన కథోలిక్ బిషప్

### వేల మందితో ఖమ్మం పట్టణంలో ప్రదర్శన

ఖమ్మం, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) : శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా వేల మందితో ఏసుప్రభు బాధలు , శ్రమలు సిలువపై వేషదారణంగా ప్రదర్శించారు . పాత బస్టాండ్ ఏరియా నుండి జడ్పీ సెంటర్ , ఎన్టీఆర్ సర్కిల్ , కొత్త బస్టాండ్ మరియు కరుణగిరి వరకు ఈ ప్రదర్శన కొనసాగింది . ఏసుప్రభు చనిపోయిన సంఘటనలను జ్ఞాపకం చేసుకుంటూ కథోలిక్ చర్చి ఆధ్వర్యంలో ప్రముఖ ఫాదర్లు చే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి బిషప్ సగిలి ప్రకాష్ మాట్లాడారు . దైవ కుమారుడు అయినప్పటికీ మన వల్ల బాధింపబడి రక్షణ కోసం ప్రాణం అర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుక్రీస్తు అని బడుగు , బలహీన కుటుంబాలకు వెలుగులు



నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు అని కొనియాడారు . ఈ మహా ప్రదర్శన కరుణగిరి వరకు 40 రోజులు దీక్ష తీసుకున్న వారితో కొనసాగింది . కరుణగిరి లో ప్రత్యేక ప్రార్థనలు చేసినారు . ప్రత్యేక ఆకర్షణగా యువకులచే ఏసు ప్రభు పాత్ర , మేరీమాత వేషధారణ మరియు భక్తి ఉపన్యాసాలతో , గేయలతో యాత్ర కొనసాగింది . ఈ కార్యక్రమం లో ఫాదర్ లు ఎస్ ఐజాక్ , జ్ఞానేశ్ , జయరాజు , గోవా శౌరయ్య , టి ఆంటోనీ , జి సురేష్ , ఏసు రాజు జోసెఫ్ , రాజు మరియు సిస్టర్లు , బ్రదర్ లు సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# దొడ్డి కొమురయ్య జయంతి



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 3 (విజన్ఆంధ్ర): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్బీ) మధు మోహన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు." బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్ జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య...జమ్ము రమేష్



శాలిగౌరారం, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు జమ్ము రమేష్ అన్నారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్ము రమేష్ మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని, దొరగడి ముట్టడించే సందర్భంలో తుపాకి తూటాకు బలైన తొలి తెలంగాణ వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు జనార్దన్ యాదవ్, జోగు శ్రీనివాస్ సైదమ్మ, బొల్లికొండ గణేష్ యాదవ్, నోముల శ్రీను యాదవ్, అశోక్ ,చింత ధనుంజయ్, బొమ్మగోని రవి, చిల్లం శెట్టి సాయి బాబా, ఇబ్రహీం, గూడపూరి భాస్కర్, నోముల సంపత్ కురుమ, నుక మహేష్ యాదవ్, బట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోదారులకు అందుబాటులో టాటా ప్లే షోరూం ప్రారంభం



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో వినియోగదారులకు అందుబాటులో టాటా ప్లే షోరూం ప్రారంభించినట్లు ప్రోప్రైటర్ వరలక్ష్మి తెలిపారు. సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా టాటా ప్లే షోరూమ్ ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఆఫీస్ కార్యాలయం ప్రారంభించారు.

# గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర ): గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని ఆర్సిఎం చర్చిలో ప్రార్థనలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమాయి దయానంద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు త్యాగం, ధైర్యంను గుర్తు చేసుకున్నారు. ఏసు ప్రభు ప్రేమ, కృప ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలని అభిలషించారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రపంచానికి ప్రేమతత్వం బోధించిన దయామయుడు, సిలువపై ఏసుక్రీస్తు త్యాగం మహోన్నతమైనదని 'గుడ్ ఫ్రైడే' సందేశం సందర్భంగా ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెర్చి పెద్దలు, కల్లూరు పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ , దామల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు , పొన్నూరు వెంకటేశ్వరరావు , ఉబ్బన యేసు బాబు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బజార్ హత్నూర్,ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర) ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో శుక్ర వారం జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు , మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నేడు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు, జిల్లా అధికారులు, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ , కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 03,(విజన్ ఆంధ్రా);ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు



ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది

## ప్రభుత్వ విప్,అలేర్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రవీంద్రభారతిలో దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు

హైదరాబాద్ ,ఎప్రిల్ 03(విజన్ ఆంధ్ర):తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర విప్,ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతిలో దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్,అలేర్ ఎమ్మెల్యే బీర అయిలయ్య కురుమ,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ,బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్,బిసి వెల్పేర్ కమిషనర్ బాల మాయాదేవి,క్యామ మల్లేష్ కురుమలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. రైతాంగ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. 1946 జూలై 4న కడవెండి గ్రామంలో జరిగిన రైతాంగ పోరాటంలో పాల్గొంటూ అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ సాయుధ



పోరాటానికి నాంది పలికిందని తెలిపారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనగాం జిల్లా కు,వరంగల్ ఎయిర్పోట్ కు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఎర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలపగా సానుకూలంగా స్పందించారు. రాబోయే శతజయంతి ఉత్సవాలలో ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ కంకల ఏలేందర్ కురుమ,మాజీ కార్పోరేటర్ గొపు సదానంద్ కురుమ, సభ్యులు మంగ వెంకటేష్ కురుమ,మరాటి మల్లేష్ కురుమ,డాక్టర్ బర్ల మహేందర్ కురుమ,నారి మల్లేష్ కురుమ,గౌరిగె నర్సింహ్మ కురుమ, తదితరులు పాల్గోన్నారు.

# ప్రేమ కరుణతో సర్వం సుసాధ్యం..



సూర్యాపేట ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): సూర్యాపేట:ప్రేమ కరుణ సహనంతో సర్వం సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన ఏకైక వ్యక్తి యేసు ప్రభువు అని సూర్యాపేట ఆర్సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ కస్పారెడ్డి పేర్కొన్నారు. పరిశుద్ధ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని నిర్మల చర్చి ఆధ్వర్యంలో సిలువ దారి ఏసుక్రీస్తు చివరి రోజులను నాటక రూపంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని నిర్మల చర్చ వద్ద ప్రారంభమైన పరిశుద్ధ సిలువ మార్గం కార్యక్రమం అంబేద్కర్ బొమ్మ, శంకర్ విలాస్, గాంధీ బొమ్మ, ఆకారపు సుదర్శన్ బొమ్మ నుండి నిర్మల ఆసుపత్రిలోని కల్వరికొండ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు మరణానికి సంబంధించిన 14 గుర్తులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కస్పారెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ మానవాళిని పాపముల నుండి విముక్తులు చేసేందుకు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పాపాల నుండి విముక్తులు కావాలని సూచించారు. ఏసుప్రభువు కల్మషం లేకుండా జీవించి శారీరకంగా మరణించినా తిరిగి పునరుత్థానుడయ్యారని తెలిపారు. ప్రజలు యేసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారి పట్ల ప్రేమానురాగాలను కలిగి, క్షమాగుణం ఆప్యాయత అనురాగాలను కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలను త్యజించి ప్రభు చూపించిన సన్మార్గం మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం సాయంత్రం ఆర్.సి.యం చర్చిలో సిలువ ముద్దు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఫాదర్ లు, నిర్మల సిస్టర్స్, ఏ వి యం సిస్టర్స్, కౌన్సిల్ మెంబెర్స్ ముక్కలా మర్రెడ్డి, వల్లమల్ల బాలాస్వామి, పిండిగ అజయ్, నాగటి ఏసుదాసు, బంధ శ్యాంసన్, పట్టేటి బాలశౌరి, పాండురంగి బాలరాజు, గోపికిరణ్, కతోలిక విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ వార్షిక శ్వేత పత్రం విడుదల హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్టులు




ఖమ్మం ఏప్రిల్ 3( విజన్ ఆంధ్ర ): ఖమ్మం ప్రెస్ క్లబ్ పాలకమండలి వార్షిక ఆదాయ, వ్యయాల శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వార్షిక ఆదాయ వ్యయాలను టి యు డబ్ల్యూ జే (ఐజేయు), టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, గుద్దేటి రమేష్ బాబు లు వెల్లడించారు. ఏప్రిల్ 2025 నుంచి మార్చి 2026 వరకు ఈ 12 నెలల కాలంలో 74 ప్రెస్ మీట్ల కు గాను 1,06,500 ఆదాయం లభించిందని, వీటిలో వర్కర్ జీతం, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు, మైక్ సెట్ ల కొనుగోలు, విద్యుత్ పరికరాల కొనుగోలు, ప్రెస్ క్లబ్ కు అవసరమైన స్టేషనరీ తదితర కొనుగోళ్లకు రూ. 75,756 రూపాయలు ఖర్చు అయినట్లు తెలిపారు. వీటిల్లో ఈ ఏడాది రూ. 30,744 రూపాయలు మిగులు బడ్జెట్ గా లభించిందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రతి జర్నలిస్ట్ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీలు వార్షిక ఆదాయ, వ్యయాల శ్వేత పత్రాన్ని విడుదల చేయటం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, టి యు డబ్ల్యూ జే (టిజేఎఫ్) ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి. పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి కూరపాటి నరేష్, కమిటీ సభ్యులు మురళి, ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్, ఐజేయు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని తప్పుడారోపణలు చేసిన గ్రామ అభివృద్ధిని ఆపలేరు

## - లక్కీరెడ్డి పావణి శశిధర్ రెడ్డి...

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 ( విజన్ ఆంధ్ర ) : గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం జప్తి నాచారంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో, అధికారులతో మమేకమై ప్రజలకు అనుగుణంగా ఏలాంటి పక్షపాతం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి కుటుంబానికి దరిచేరాలని అధికారులకు సూచిస్తుండగా కొంతమంది పరాజేయులు, నా విజయాన్ని జీర్ణించుకొలేక కావలనీ నాపై బురద జల్లేందుకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు పత్రిక ప్రకటనలతో పైచ్చాచికానందం పొందుతూన్నారని లక్కీరెడ్డి పావణి శశిధర్ రెడ్డి తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటనలో జారి చేశారు. నిన్న ఓ ప్రముఖ దిన పత్రికలో ప్రచూరమైన కథనం అది అవాస్తవమని దాన్ని ఎవరు నమ్మ సంఖ్యమైనది కాదని కండించారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న ప్రజా ప్రతినిధులు గ్రామాన్ని అభివృద్ధిలోకి తేకుండా ఇరవై యేండ్ల అభివృద్ధిని అట్టడుగునకు నెట్టెశారని ఆరోపించారు. గ్రామ అభివృద్ధిని వడివడిగా అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తుంటే కొన్ని దుష్ట షెక్తులు నాపై పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలనుతప్పు దారిపట్టించి అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.



# శాలిగౌరారం మండలంలో ఘనంగా దొడ్డి కొమరయ్య 98వ జయంతి



శాలీగౌరారం,ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర) : నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహానికి నల్లగొండ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు జమ్ము రమేష్ కురుమ ముఖ్య అతిధిగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య కేవలం 18 సంవత్సరాల వయస్సులోనే ఆంధ్ర మహాసభ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం పోరాడిన మహానుభావుడని నాయకులు పేర్కొన్నారు. దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన దొరగడి ముట్టడిలో వీసునూరు దొరల కాల్పుల్లో ఆయన తొలి అమరుడయ్యారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆయన స్ఫూర్తిగా నిలిచారని, దొరల గడియలను బద్దలు కొట్టి పేదలకు భూమి హక్కులు సాధించడంలో ఆయన పోరాటం కీలకమైందని అన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జనార్దన్ యాదవ్, జోగు సైదమ్మ శ్రీనివాస్ కురుమ, బొల్లి కొండ గణేష్ యాదవ్, నోముల శ్రీను యాదవ్, అశోక్ నాయకులు, చింత ధనుంజయ, బొమ్మగోని రవి, చిల్లం శెట్టి సాయి భాష, ఇబ్రహీం, గూడపూరి భాస్కర్ కురుమ, నోముల సంపత్ కురుమ, నుక మహేష్ యాదవ్, బట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కరీంనగర్ రూరల్ మండలం తాసిల్దార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు సీసీగా పనిచేసిన లక్ష్మీనరసింహారావు ఈ మధ్యకాలంలో కలెక్టర్ బదిలీ కావడంపై సీసీగా పనిచేసిన లక్ష్మి నరసింహారావు తిరిగి కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం లక్ష్మి నరసింహా రావు శుక్రవారం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగులకు పూల మొక్కను అందించారు

# ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలి..

## సూర్యాపేట జిల్లా ఎస్పికె నరసింహ..



సూర్యాపేట ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పి కె నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న కమాండెంట్ కంట్రోల్స్ సెంటర్ ను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని, రికార్డు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని సూచించారు. ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ బాధితుల వద్ద నుండి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అందరూ జట్టుగా పనిచేసే మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ఆపరేషన్ రోప్ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అవగాహన కల్పించాలి అన్నారు. సిబ్బంది అందరూ ఒక జట్టుగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఎస్ఐ లు ఏడుకొండలు,మహేందర్ నాథ్, శివతేజ,ఐలయ్య సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి పథకంలో టెక్నికల్ ఆధారాలతో అక్రమాలు వెలికితీసిన పాత్రికేయునిపై తిరుగుబాటుకు ప్రయత్నించిన సిబ్బంది...



నిర్మల్, ఏప్రిల్ 3 ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం పీచర గ్రామంలో టెక్నికల్ ఆధారాలతో అక్రమాలు బయటపెట్టినందుకు ఉపాధి సిబ్బంది ఆయనపై కక్షగట్టారు. అమాయక కూలీలను రెచ్చగొట్టి కూలీ పని ఉంది అని అబద్దాలు చెప్పి, రిపోర్టర్ అశోక్ పై నెగెటివ్ ప్రచారం చేస్తేనే కూలీ పని ఇస్తామని, అతనిపై దాడులు చేస్తే పని చేయకపోయినా హాజరు వేస్తానని చెప్పి సోషల్ మీడియాలో దౌర్జన్యంగా అశోక్ పై దుష్ప్రచారం చేస్తున్నారు.

# మేడారం సమ్మక్క గద్దెల వద్ద గాయపడ్డ బాలుడి యువాన్ ను పరామర్శించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు




ములుగు ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గత నెల 25వ తేదీన మేడారం గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి సిద్దబోయిన రమేష్ కుమారుడు యువన్(6 సంవత్సరాలు సమ్మక్క గద్దె వద్ద ఆడుకుంటున్న సమయంలో గద్దె కు ఉన్న సైడ్ బండలు ఊడి ప్రమాదం జరిగినది వైద్య నిమిత్తం హాస్పటల్ తరలించగా బాలుడు యువన్ కాలు పూర్తిగా నుజ్జు నుజ్జు కావడంతో కాలు తొలగించిన వైద్యులు మరొక కాలు కూడా ఫ్యాక్చర్ కావడం జరిగినది బాలుడు యువాన్ పరిస్థితి చాలా బాధాకరంగా ఉందని లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం ప్రమాదంలో గాయపడ్డ బాలుడి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.గతంలోనే ఎన్నోసార్లు బిఆర్ఎస్ పార్టీ పక్షాన అనేకసార్లు నాణ్యత లోపిస్తుందని చెప్పినప్పటికీ ప్రభుత్వం , కాంట్రాక్టర్లు మంత్రులు పెడచెవిన పెట్టి కాసులు కక్కుర్తి కోసం నిరుపేద అయినా సమ్మక్క పూజారి సిద్ధబొయిన రమేష్ కొడుకు యావన్ ఒక కాలు పూర్తిగా తీసివేయగా మరొక కాలు అంగవైకల్యంలోనే ఉండడం చాలా బాధాకరమని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు పూర్తి బాధ్యత వహించాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు .ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు సీతక్క వెంటనే స్పందించి మేడారంలో జరిగిన సంఘటనపై విచారణ జరిపించి సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండేందుకు మేడారం అభివృద్ధి పనులను సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి బాధ్యులపై చర్య తీసుకొని రాబోయే రోజుల్లో ప్రమాదాలు జరగకుండా చూడాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేడారం సమ్మక్క సారక్క పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు తెలుపడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏటురునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వాలి బాబా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో గద్వాల జిల్లా అద్భుత ప్రగతి

## 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరువ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఇటీవలి కాలంలో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లడంతో జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో విశేషమైన పురోగతిని సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సమగ్రంగా గుర్తించి, వాటిని వేగంగా సరిదిద్దే దిశగా జోగులాంబ గద్వాల జిల్లా అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో జిల్లా 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తున్న సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షణ పెంచడంతో ఎస్ఐఆర్ 63 శాతం నుండి 74 శాతంకు పెరిగి భారీ మెరుగుదల నమోదు చేసిందన్నారు. ఫలితంగా జిల్లా 27.02.2026 నాటికి రాష్ట్రస్థాయిలో 21వ స్థానంలో ఉండగా, 31.03.2026 నాటికి 3వ స్థానానికి చేరుకుందన్నారు. ఇది తక్కువ సమయంలో సాధించిన విశేష విజయంగా కలెక్టర్ పేర్కొన్నారు. నిరంతర సమీక్షలు, సమయపాలనతో కూడిన కార్యాచరణ ఈ విజయానికి కీలకంగా నిలిచాయన్నారు. ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు, మండల స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, రాజకీయ ప్రతినిధులు మరియు సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేయడం ద్వారా సమన్వయాన్ని పెంచి, పారదర్శకతతో ముందుకెళ్లామన్నారు. తన దిశా నిర్దేశంలో మొత్తం పరిపాలనా బృందం సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుత దృఢ నాయకత్వం, క్రమశిక్షణ, సమష్టి కృషి, సమన్వయం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు. రాబోయే ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇదే విధమైన కట్టుదిట్టమైన కార్యాచరణ కొనసాగించాలని, త్వరలోనే మన జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

## బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా



గద్వాల ఏప్రిల్ 3( విజన్ ఆంధ్ర): దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 99 వ జయంతి కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళీయమర్దన అలంకారంలో రామచంద్రుని కరుణామృతం



ఒంటిమిట్ట, ఏప్రిల్ 03 విజన్) ఆంధ్ర): ఒంటిమిట్ట లోని శ్రీ కోదండరామస్వామి వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన శుక్రవారం ఉదయం స్వామివారు కాళీయమర్దన అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు జరిగిన వాహన సేవలో భజన బృందాలు భక్తిరసభరితంగా భజనలు, కోలాటాలు నిర్వహించగా, స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను ఆనందింపజేశారు. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాముల ఉత్సవమూర్తులకు విశేష అభిషేకం చేశారు.రాత్రి 7 నుండి 9 గంటల వరకు స్వామివారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, సూపరింటెండ్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్‌తో పాటు పలువురు అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 4న చక్రస్నానం శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. అదే రోజు రాత్రి 7 గంటలకు ధ్వజావ రోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఏప్రిల్ 5న పుష్పయాగం

ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించ నున్నారు.

# కానిస్టేబుల్‌కు బంపర్ ఆఫర్ ప్రకటించిన అడిషనల్ ఎస్పీ

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన సునీల్ ను అభినందించిన ఎ ఎస్ పి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర) ప్రొద్దుటూరు పట్టణంలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ జ్యేస్తాది సునీల్ పట్టణంలోని ఒక చోరీ కేసులో నిందితుడ్ని గుర్తించి అరెస్టు చేసి రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పీ విభూ కృష్ణ అభినందించారు అదేవిధంగా పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలోని బోర్డులో సునీల్ ఫోటోను నెలరోజులపాటు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు, అలాగే పట్టణంలో ప్రతినెల ఈ విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అడిషనల్ ఎస్పీ విభూ కృష్ణ ప్రసంశిస్తామన్నారు ఈ సందర్భంగా బంధువులు, స్నేహితులు తోటి మిత్రులు సునీల్ ను అభినందించారు

# యేసు శిలువయాగం భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్న క్రైస్తవులు



బద్వేలు, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర)లోక మానవాళి పాపాల విముక్తి కోసం సిలువమానుపై తన ప్రాణాలను అర్పించిన త్యాగమూర్తి ఏసుక్రీస్తు అని రెవరెండ్ ఫాదర్ లక్కినేని ఆరోగ్యరాజ్ అన్నారు. నేడు క్రైస్తవులు పవిత్రంగా ఆచరించే గుడ్ ఫ్రైడే సందర్భంగా బద్వేలు ఫాతిమామాత పుణ్యక్షేత్రం విచారణ గురువులు ఫాదర్ లక్కినేని ఆరోగ్యరాజ్ మరియు ఫాదర్ మరియ జోసఫ్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు నలభై రోజుల శ్రమ దినాలను గుర్తు చేసుకుంటూ యేసు సిలువ యాగం కార్యక్రమము మైదుకూరు రోడ్డులో ఉన్న సెయింట్ ఆంటోనీ దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా ఫాతిమా మాత పుణ్యక్షేత్రం వరకు నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువ మాను పై పలికిన ఏడు మాటలు వారు గుర్తు చేసుకున్నారు. ఏసుక్రీస్తు పాత్రధారిగా అనకర్ల అనిల్ కుమార్ పోషించారు. యూదా భటులు ఏసుక్రీస్తుని కొరడాలతో కొట్టడం తిట్టడం వంటి సన్నివేశాలను వారు కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఎంతో మంది మహిళలు ఏసుక్రీస్తు అనుభవించిన శ్రమలను గుర్తు చేసుకుంటూ కన్నీరు కార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఫాతిమా నగర్ గుప్తా నగర్ ప్రజలు భారీ ఎత్తున మహిళలు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సిలువ యాత్ర

## పాల్గొన్న జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 ( విజన్ ఆంధ్ర ) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ( జి డబుల్ ఎంసీ ) 55వ డివిజన్ పరిధిలోని భీమారంలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో సిలువ యాత్రను నిర్వహించారు. ఏసుక్రీస్తు మానవాళి పాప పరిహారార్థం సిలువపై చేసిన త్యాగాన్ని, పడిన కష్టాలను స్మరించుకుంటూ చేపట్టిన ఈ పవిత్ర యాత్రలో జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాత్రలో ఆయన మాట్లాడుతూ లోక కల్యాణం కోసం, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాలను అర్పించిన పవిత్ర దినమే గుడ్ ఫ్రైడే అని కొనియాడారు. క్రీస్తు మానవాళికి బోధించిన ప్రేమ, కరుణ, జాలి, క్షమాగుణం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు. ఆయన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో నిజమైన శాంతి నెలకొంటుందని చెప్పారు. ఈ సిలువ యాత్ర డివిజన్ లోని ప్రధాన వీధుల గుండా ప్రశాంత వాతావరణంలో సాగింది. దారిపొడవునా భక్తులు క్రీస్తును కీర్తిస్తూ, ప్రార్థనలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో స్థానిక పరిశుద్ధత్మ దేవాలయం భీమారం సంఘ ఉపదేశకులు సంగాల పంతులు బాబు,కల్పల ప్రవీణ్,దేవాలయ ప్రెసిడెంట్ సంగాల రవి, ప్రధాన కార్యదర్శి సంగాల పరమేష్, కారదర్శి సంగాల అశోక్,మాజీ సంఘ పెద్దలు సంగాల యూదా,సంగాల కోటేశ్వర్, సంగాల కిషన్, రేణుకుంట్ల సురేష్,సంగాల రాజేష్,సంగాల సతీష్,అరికిళ్ల రామకృష్ణ, అనిల్,రాకేష్, సిస్టర్స్, క్రైస్తవ సంఘాల నాయకులు,మహిళలు, యువకులు,పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వీడుకోలు సహజం

## కాకతీయ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు




నిజామాబాద్ ఏప్రిల్ 03 ( విజన్ ఆంధ్ర): పై తరగతులకు పై చదువుల నిమిత్తం కళాశాలను విడిపోతున్న విద్యార్థులకు వీడ్కోలు సహజమని కాకతీయ కళాశాల చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కాకతీయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల (కిట్స్) నాలుగో సంవత్సరం విద్యార్థినులకు వీడ్కోలు వేడుకలను మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల చైర్పర్సన్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలకు ఉన్నత విద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థినులు ధైర్యంగా ముందుకు సాగుతూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమాజంలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతోందని, ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఏఐ టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందని,విద్యార్థినులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించాలని కోరారు.నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన సూచించారు. కాకతీయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సెల్వకుమార్ రాజా మాట్లాడుతూ విద్యార్థినుల భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు.సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్‌కు సంబంధించిన మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించామని, అందరూ మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సహ విద్యార్థుల అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగపూరితంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జె.సాయారెడ్డి, ఎస్టేట్ మేనేజర్ నాగేశ్వర్ రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



పుష్పగిరి చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న మాజీ ఆర్.టి.ఐ కమిషనర్

కడప, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలోని సుప్రసిద్ధ పురాతన దేవాలయం అయిన పుష్పగిరి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని శుక్రవారం ఉదయం సందర్శించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆర్టిఐ కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి నీ ఘనంగా శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

# అభిమానుల కోసం ఐపీఎల్ ఫ్యాన్ పార్క్



నిజామాబాద్ ఏప్రిల్ 03:( విజన్ ఆంధ్ర ) ఐపీఎల్ క్రికెట్ అంటే ఇష్టపడని అభిమానులు ఉండరు. పట్టణాలలోని స్టేడియంలోకి వెళ్లి చూసి ఆనందించే అవకాశం తక్కువ మందికే ఉంటుంది. కానీ దేశవ్యాప్తంగా స్టేడియంలోకి వెళ్లి చూడాలని నిరాశ చెందే అభిమానుల కోసం దేశవ్యాప్తంగా 50 నగరాలలో ఈ ఐపిఎల్ ఫ్యాన్ పార్కులు ఏర్పాటు చేసినట్లు బీసీసీఐ ఆపరేషన్ మేనేజర్ వికాస్ పండిట్ తెలిపారు. జిల్లా నిజామాబాద్ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ గురించి వివరించారు. జిల్లా కేంద్రంలో ఈ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేయడం ఇది నాలుగవసారి అని ఆయన తెలిపారు. ఎటువంటి రుసుము చెల్లించకుండా ప్రత్యక్ష అనుభూతిని పొందవచ్చు అని తెలిపారు. ఈ ఫ్యాన్ పార్కులో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కేవలం 100 రూపాయలకు తక్కువ ఛార్జీలు విధించబడతాయని తెలిపారు. ఇట్టి ఫ్యాన్ పార్క్ లో శని ఆదివారాలలో జరిగే ఐపీఎల్ మ్యాచ్లు బిగ్ స్క్రీన్ పైన లైవ్ మ్యాచ్ లు చూపించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, మేనేజర్ దీపక్ దాస్, అంజద్ షేక్, తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ పెంపు పై మీసేవ ఆపరేటర్‌ల హర్షం : కొత్త సిటిజన్ చార్టర్ అమలు



నిజామాబాద్ ఏప్రిల్ 03:( విజన్ ఆంధ్ర ): నిజామాబాద్ జిల్లా లో మీ సేవ ఆపరేటర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది.కమిషన్ పెంపుతో పాటు కొత్త సిటిజన్ చార్టర్‌ను అమల్లోకి తీసుకొచ్చింది.ఈ మేరకు జిల్లా మీ సేవ యూనియన్ల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.నిజామాబాద్ జిల్లాలోని మీ సేవ ఆపరేటర్లకు సంబంధించిన రెండు యూనియన్లు టీఎంఓసిఏ, ఏఎంసిఓఏ గత సంవత్సరం 2025 లో జేఏసీగా ఏర్పడ్డాయి.గత పది సంవత్సరాలుగా జిల్లా యూనియన్ సభ్యులు కలిసి కమిషన్ పెంపు కోసం కమిషనర్,ఐటీ సెక్రటరీ మరియు ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను గుర్తించి,మీ సేవ సేవలపై కమిషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఈ సందర్భంగా కమిషన్ పెంపుకు సహకరించిన జిల్లా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,అలాగే మీ సేవ కమిషనర్ రవి కిరణ్‌లకు జిల్లా యూనియన్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెరిగిన కమిషన్ ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చింది. అదే రోజు నుంచి కొత్త సిటిజన్ చార్టర్ కూడా అమలులోకి వచ్చింది. ఏప్రిల్ 3,2026 రాత్రి 8 గంటల నుంచి ఏప్రిల్ 5,2026 ఉదయం 8 గంటల వరకు సాంకేతిక కారణాల వల్ల సేవల్లో అంతరాయం ఉండవచ్చని,ప్రజలు గమనించి సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు.

ప్రభుత్వం మా సమస్యలను గుర్తించి కమిషన్ పెంచడం సంతోషకరం. భవిష్యత్తులో కూడా మా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో జిల్లా మీ సేవ నాయకులు ఏ ఎం సి ఓ ఏ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల శ్రీనివాస్, టి ఎం ఓ ఏ జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, పెద్దోళ్ళ కిషోర్, ధర్మానందం, జివిఆర్, శివకుమార్,విశ్వనాథ్, సంతోష్, మహమ్మద్ నజీర్ అహ్మద్, సయ్యద్ ఉబేద్ హైమద్, చింత రాజు, పెద్దోళ్ల రమేశ్వర్, తిరుపతి,పి శివకుమార్, పల్లికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర (బజరంగ్దళ్ బైక్ ర్యాలీ)



పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 5. (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ప్రఖండలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం కేశవాపురం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నుండి పాల్వంచ టౌన్, పాత పాల్వంచ మీదుగా నవభారత్ ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు 15 కిలోమీటర్ల మేర వీర హనుమాన్ విజయ యాత్ర బజరంగ్దళ్ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చిలుకూరి నాగేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ కాషాయ ధ్వజం ఊపి ఈ శోభాయాత్రను ప్రారంభించడం జరిగింది, అనంతరం ఈ బజరంగ్దళ్ బైక్ ర్యాలీ సి– కాలనీ గేట్, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ నటరాజ్ సెంటర్, గట్టాయిగూడెం ఆంజనేయ స్వామి వారి ఆలయం, అల్లూరి సెంటర్, శాస్త్రి రోడ్డు, కూరగాయల మార్కెట్, దమ్మపేట సెంటర్, పాత పాల్వంచ ఆంజనేయ స్వామి వారి ఆలయం, రామానంద తీర్థ కాలనీ, సంజయ్ నగర్, నవభారత్ ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు నిర్వహించడం జరిగింది. బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై, రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన మంత్రి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా సంఘటన మంత్రి గంగాధరి సీత, జిల్లా సహ కార్యదర్శి కొమ్ము నరేష్, జిల్లా బజరంగ్దళ్ సహ సంయోజక్ శ్రీరామోజు మధుసూదనా చారి, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, విశ్వహిందూ పరిపాల్వంచ ప్రఖండ కార్యదర్శి దాసరి మాధవరావు, పాల్వంచ ప్రఖండ సహ కార్యదర్శి భూక్య మోహన్, ప్రఖండ సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్, ప్రఖండ బజరంగ్దళ్ .ప్రవీణ్, ప్రఖండ బజరంగ్దళ్ సంయోజక్ రామగిరి ప్రసాద్, ప్రఖండ బజరంగ్దళ్ సహ సంయోజక్ ముదిగొండ కృష్ణమూర్తి, ప్రఖండ బజరంగ్దళ్ సహ సంయోజక్ నిమ్మల వరుణ్, ప్రఖండ బజరంగ్దళ్ గోరక్ష ప్రముఖ్ నూకల సతీష్ కుమార్, ప్రఖండ బజరంగ్దళ్ విద్యార్థి ప్రముఖ గడిదేశి సాయి భరత్, ప్రఖండ బజరంగ్దళ్ సాప్తాహిక్ మిలన్ యాదగిరి, ప్రఖండ మాతృశక్తి సంయోజిక మంద వెంకటరమణ, పట్టణ బజరంగ్ దళ్ సంయోజక్ పొదిల రామకృష్ణ, పట్టణ భజరంగ్దళ్ సహ సంయోజక్ ముదిగొండ నాగేశ్వరరావు, పూసల తండా బజరంగ్దళ్ సంయోజక్ ఆంగోత్ మోహన్, పూసల తండా బజరంగ్దళ్ సహ సంయోజక్ హథిరాం, మంచికంటి నగర్ మాతృశక్తి సంయోజక రమణమ్మ, పాత పాల్వంచ బజరంగ్దళ్ సంయోజక్ తాళ్లూరి వెంకట్, ఆర్ఎస్ఎస్ కళ్లెం వెంకట రెడ్డి, బిజెపి కార్యకర్త గడ్డం అజయ్ మరియు 100 మోటార్ బైకులు 200 మంది విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, మాతృశక్తి, బిజెపి, హిందుత్వ, ధార్మిక వాదులు పాల్గొనడం జరిగింది."

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విజ్ఞప్తితో ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే శంకుస్థాపన కానున్న పనుల వివరాలు

బోథ్, ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర): విద్యార్థుల, రైతుల భవిష్యత్తు నిర్మాణం కొరకు ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనేక సార్లు అసెంబ్లీలో ప్రస్తావించి, వినతిపత్రాలు అందజేసి మంజూరు చేయించిన పనులు...

రైతుల కోసం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీసుకొచ్చిన లిఫ్ట్ ఇరిగేషన్ లు...

1. పిప్రి (బజార్ హత్నూర్) లిఫ్ట్ ఇరిగేషన్ – 50.70 కోట్లు
2. బుగ్గారం (నెరడిగొండ) లిఫ్ట్ ఇరిగేషన్ – 43.73 కోట్లు
3. పొచ్చర (తేజాపూర్) (బోథ్&నెరడిగొండ) లిఫ్ట్ ఇరిగేషన్ – 46.64 కోట్లు
4. సుంకిడి (సిరికొండ) లిఫ్ట్ ఇరిగేషన్ – 42 కోట్లు

పేద విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీసుకొచ్చిన పాఠశాలలు...

1. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల – 200 కోట్లు
2. ఐటీఐ కళాశాల (పొచ్చర)

రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని రైతుల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంజూరు చేయించిన నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు...

1. ధన్నూర్ (బోథ్)
2. కుప్టి (నెరడిగొండ)
3. కుచులపూర్ (తలమడుగు)

ప్రజల సౌకర్యార్థం బోథ్ ప్రజల చిరకాల వాంఛ అనిల్ జాదవ్ మంజూరు చేయించిన ఫైర్ స్టేషన్

1. బోథ్ లో ఫైర్ స్టేషన్ మంజూరు

# నాడు అటెండర్..నేడు తహశీల్దార్..

## 30 ఏళ్ల కిందట అటెండర్ గా బాధ్యతలు
## నేడు తహశీల్దార్ గా సేవలు
## పట్టుదలతో విద్యా అర్హతలు పెంచుకొని
## ఆదర్శం సూరయ్య ఉద్యోగ ప్రస్థానం




కోదాడ, (నడిగూడెం) ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు అదే కార్యాలయంలో అధికారులు చెప్పిన పనులు చేయడం ఆయన విధి. నేడు అదే కార్యాలయంలో ఉన్నతాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం అని నిరూపించారు సోమపంగు సూరయ్య . 30 ఏళ్ల తర్వాత తాను అటెండర్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన చోటే కార్యాలయానికి బాసుగా నియమితులై ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. తొలుత అటెండర్ గా బాధ్యతలు చేపట్టి అంతటితో ఆగకుండా పట్టుదలతో విద్యా అర్హతలు పెంచుకుంటూ అంచెలంచెలుగా ఎదిగారు. నేడు అదే కార్యాలయంలో తాహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన సోమపొంగు భద్రయ్యకు ఏడుగురు సంతానంలో సూరయ్య మూడో వ్యక్తి. 1995 సంవత్సరంలో నడిగూడెం తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేసిన సోమపొంగు భద్రయ్య అనారోగ్య కారణాలతో వలంటరి రిటైర్మెంట్ పొందారు. కారుణ్య నియామకంలో తండ్రి ఉద్యోగాన్ని సూరయ్య పొంది 1995 జూన్ 26 నుంచి 2000 సంవత్సరం వరకు కొనసాగారు. 2000 నుంచి 2002 వరకు మునగాల మండల ఎమ్మార్వో ఆఫీస్ లో అటెండర్ గా, అక్కడినుంచి తిరిగి నడిగూడెం తహశీల్దార్ కార్యాలయంలో 2006 వరకు పనిచేశారు. 2006లో పదోన్నతి పొంది మఠంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరారు. రెండు సంవత్సరాలు పనిచేసిన అనంతరం 2008 లో నడిగూడెం కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్ గా బదిలీపై వచ్చారు. 2010లో ఉమ్మడి మేళ్ల చెరువు మండలానికి ఆర్ ఐ గా ప్రమోషన్ పై వెళ్లారు. 2012లో మట్టంపల్లి ఆర్ఐగా 2013లో నడిగూడెం ఆర్ ఐగా పని చేశారు. అదేవిధంగా 2014, 15, 16 మండలంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేశారు. 2017 సెప్టెంబర్ లో మఠంపల్లి డిప్యూటీ తహశీల్దార్ గా ఉద్యోగన్నతి పొంది బదిలీ అయ్యారు. 2018 కోదాడ మండల ఎలక్షన్ డ్యూటీ గా, రెగ్యులర్ డీటీగా రెండు సంవత్సరాల పాటు పనిచేసిన ఆయన 2021 లో చింతలపాలెం లో 11 నెలల పాటు ఇన్చార్జి తహశీల్దార్ గా విధులు నిర్వహించారు. 2022– 24 మూడు సంవత్సరాల పాటు మోతే మండల డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేసి 2024 జూలైలో మరల కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. అక్కడినుంచి 2026 జనవరి 8న చింతలపాలెం మండల ఎఫ్ఏసి తహశీల్దార్ గా పనిచేసి తాజాగా మార్చి 31న నడిగూడెం మండల ఎఫ్ఏసి తహశీల్దార్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇదే కార్యాలయంలో 30 ల క్రితం అటెండర్ గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించామని తిరిగి ఈ కార్యాలయానికి తహశీల్దార్ గా రావడం చాలా ఆనందంగా ఉందని సూరయ్య తెలిపారు. సూరయ్య ఇద్దరు ఆడపిల్లలు పెద్ద కూతురు గ్రూప్ కి ప్రిపేర్ అవుతుండగా, చిన్న కూతురు హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. అటెండర్ గా పనిచేసిన కార్యాలయంలో ఒక్కరోజైనా తహశీల్దారుగా పనిచేయాలని తన జీవిత లక్ష్యం నెరవేర్చినందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సహకరించిన కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

# మెట్రో భూములపై రాజకీయ వేడి
# 250 ఎకరాలపై 'కుట్ర' ఆరోపణలు

## ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం, ఎల్అండ్టీపై ఒత్తిడి తెస్తున్నారని కేపీ వివేకానంద్ ఆరోపణలు




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర); :రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి భూముల అంశం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ముఖ్యమంత్రి పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ ఆస్తులను కుటుంబ ప్రయోజనాలకు మళ్లిస్తూ, వ్యక్తిగత ఆస్తులను పెంచుకుంటున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న విలువైన 250 ఎకరాల భూములను కాజేయడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారని వివేకానంద్ ఆరోపించారు. ఈ భూములు ప్రధానంగా మెట్రో ప్రాజెక్టుకు సంబంధించినవని, వాటిపై కన్నేసిన ప్రభుత్వం వివాదాస్పద నిర్ణయాలు తీసుకునే అవకాశముందని ఆయన అన్నారు. ఈ క్రమంలో మెట్రో ప్రాజెక్ట్ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న (ఎల్అండ్టీ) సంస్థపై ఒత్తిడి తెస్తున్నారని కూడా ఆయన ఆరోపించారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తూ, భూములను తమ ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించడం వల్ల పెట్టుబడిదారుల్లో భయం కలుగుతోందని, రాష్ట్ర అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. పారదర్శకత లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ ఆరోపణలపై అధికార పక్షం ఇంకా స్పందించాల్సి ఉంది. అయితే, ఈ అంశం త్వరలోనే రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా నగరంలో విలువైన భూములపై జరుగుతున్న ఈ వివాదం, రాబోయే రోజుల్లో కీలక రాజకీయ చర్చగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# రాసిమెట్ట ఆశ్రమోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
## -విద్య బోధన సౌకర్యాలపై కలెక్టర్ ఆరా



కాగజ్ నగర్/ఆసిఫాబాద్(విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత శుక్రవారం జైనూర్ మండలంలోని రాసిమెట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మొదట ఆశ్రమోన్నత పాఠశాలలోని కూరగాయలస్టోర్ రూమ్, మరుగుదొడ్లు,బాత్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నీటి వసతి, మెను ప్రకారంగా భోజన వసతి కల్పిస్తున్న రాలేదా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన సరిగా జరుగుతుందా ఉపాధ్యాయులు సమయ వేళలు పాటిస్తున్నరా, లేదా అనే విషయాలపై విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని 100% ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కె హరిత కోరారు. విద్యార్థుల ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు సమయవేలల పాటించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ చేసే సమయంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు అనిత లేకపోవడంతో హెచ్ఎం ఎటు వెళ్లారని కలెక్టర్ ఉపాధ్యాయులకు అడగగా హెచ్ఎం కుమార్ కి జ్వరం రావడంతో ఇప్పుడే ఆసుపత్రికి వెళ్లిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్య బోధన సక్రమంగా బోధిస్తున్నారని కలెక్టర్ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టపడి ఒక లక్ష్యంతో చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు కోరారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో పాఠశాల ఉపాధ్యాయులు హడలెత్తిపోయారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వర్కర్లు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా-కలెక్టర్ రాజర్షి షా

## వినతి పత్రాన్ని అందజేసిన టీ.ఎస్.జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జిల్లా నాయకులు అదిలాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక.



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 03, (విజన్ ఆంధ్ర) తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) అదిలాబాద్ జిల్లా లో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్నీ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... నూతనంగా ఎన్నుకొబడిన జిల్లా అధ్యక్షుడు రాగం సుభాష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మేడపట్ల సాయన్న, ఉపాధ్యక్షులు పసుపుల స్వామి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా అర్హులైన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయడం తోపాటు హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇల్లు,ఇంటి స్థలాలు ఇవ్వవలసిందిగా కోరారు.దీనిలో భాగంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న సందర్భంలో అటాక్స్ కమిటీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అని బరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దీపక్,శంకర్ తది తరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి వర్యులకు ఘన స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



బజార్ హత్నూర్ ,ఏప్రిల్ 3 , (విజన్ ఆంధ్ర): ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామం వద్ద ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నిర్వహించనున్న ముఖ్య మంత్రి , ఉప ముఖ్య మంత్రుల భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వచ్చిన ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు , రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య సలహా దారులు సుదర్శన్ రెడ్డి , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ .. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# సంతోషిమానగర్ చౌరస్తాలో ఘనంగా దొడ్డి కొమురయ్య 99 వ జయంతి



మల్కాజిగిరి, ఏప్రిల్ 3,(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 99 వ జయంతిని శుక్రవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కురుమ సంఘం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్షులు జోగు వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు కురుమ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు బాలలింగం, ప్రొఫెసర్ అయిల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్, రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు వగ్గు చంద్ర శేఖర్ రావు, నగర ఉపాధ్య క్షులు చేగూరి రామ్మోహన్, రాష్ట్ర కురుమ యువత కార్యదర్శి ఆసర్ల శ్రీకాంత్, జోగు కుమార స్వామి, గుత్తి రాంచందర్, పేర్నె ఆంజనేయులు, వగ్గు మురళి కృష్ణ, చిందం శ్రీనివాస్, పరంధాము లు, దయ్యాల రవి, కొమర య్య, జంగయ్య, జోగు శ్రీనివాస్, బీరప్ప, రాములు, ఆంజనేయులు,అనిల్, వగ్గు సత్తయ్య, మల్లేష్, నాగ రాజు, శివకుమార్, యాదగిరి, క్రాంతి, శేఖర్, నరేష్, శ్రీకాంత్, చంటి, నరేందర్, మల్లేష్, సతీష్, శ్యామ్, సంపత్, రాము, వెంకటేష్, బహుజన నాయకులు కరణం గోపి, కిరణ్, రాజుగౌడ్, బాలరాజ్ యాదవ్, సాంబ రాజు ముదిరాజ్,పిట్టల భాస్కర్, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకం



మల్కాజిగిరి, ఏప్రిల్ 3,(విజన్ ఆంధ్ర):తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం మనందరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా రెవెన్యూ అధికారి (ఎఫ్ ఏ సీ) ఆర్.ఎస్. చంద్రావతి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీరాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉతర్వుల మేరకు, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా జిల్లా కల్లెక్టర్ ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా ఆద్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతిని శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి, దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య గారు రైతుల హక్కుల కోసం పోరాడారు. 1946లో జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంగల్ల తిరుపతి వెంకటేష్,ఉపాధ్యక్షులు దయ్యాల గట్టయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, ఏప్రిల్ 3,(విజన్ ఆంధ్ర): శ్రీరామ నవమి సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అల్వాల్ సర్కిల్లోని పలు కాలనీలలో కల్యాణ మహోత్సవాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన, ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని, స్వామి వారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. శ్రీరాముని నిత్యం పూజిస్తే శాంతి, శ్రేయస్సు ఆనందాన్ని ప్రసాదిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్రెడ్డి, లక్ష్మీకాంత్రెడ్డి, శ్రీశైలం, లడ్డురెడ్డి, సర్వేష్ యాదవ్, నవీన్, కొండల్ రెడ్డి, స్వామి, సురేందర్, నాగేశ్వర్రావు, సందీప్ రెడ్డి, వెంకటేష్, ఆనంద్, రఘురావు, రమేష్, రాజేందర్ యాదవ్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో మరో ఘోరం

**విచక్షణా రహితంగా పడ్డ దూడ పొట్ట, చెవులు ,తోక కొరికి తినేసిన కుక్కలు**
**-సకాలంలో బహుళ శస్త్రచికిత్సలతో నిలిచిన దూడ ప్రాణాలు**
**అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య**



కోదాడ, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణం షిర్డీ సాయినగర్ లో పశు యజమాని మణికంత ఉపాధికోసం గేదెల్ని పెంచుకుంటున్నాడు. తెల్లవారుజామున వీధికుక్కల గుంపు మూకుమ్మడిగా నాలుగు నెలల వయస్సున్న పడ్డ దూడ పై దాడి చేసి రెండు చెవులు ,తోక తో పాటు గా పొట్ట భాగాన్ని సైతం అత్యంత క్రూరంగా, విచక్షణారహితంగా చీల్చి చర్మం , మాంసం ,సగం అరల పొట్టని కొరికి తీసేయడం తో అరల పొట్టనుండి కసరు బైటకు వచ్చి పొత్తికడుపులోకి పేరుకుపోయింది. అలా పొట్ట ఉబ్బి ఆయాసం ఒకవైపు రక్తం కారుతున్న గాయాలతో ఉన్న దూడను అత్యవసర వైద్యంకోసం ఉదయం ఏడుగంటలకే స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ కి ఫోన్ చేయగా తక్షణమే దూడను ఆసుపత్రికి తరలించమని సూచించారు. వెంటనే ప్రాథమిక పశువైద్యశాల కు చేరిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య దూడ వచ్చేసరికి శస్త్ర చికిత్సకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. దూడ ఆసుపత్రికి వచ్చిన వెంటనే తొలుత పొట్టలోనుండి కసరు తొలగించి , మిగిలిపోయిన అరలపొట్ట చిందరవందర అంచులను కత్తిరించి అతికష్టం మీద కుట్లతో అరలపొట్టను అతికించారు. అనంతరం కండరాలను కలపడానికి వీలులేకుండా కుక్కలు కొరికి తినేయడంతో మిగిలిపోయిన మాంసం పీలికలను జతచేసి కుట్లు వేశారు. అలాగే కుక్కలు తినేయగా మిగిలిన చర్మాన్ని సరిచేసి పొట్టను కుట్లతో మూసివేశారు. అనంతరం కుక్కలు కొరికి తినేసిన రెండు మొండి చెవులను డ్రెస్సింగ్ చేసి కట్టు వేసి, తినగా మిగిలిన మొండి తోకకు కుట్లు వేసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. పొద్దు పొద్దున 7 గంటలకు ప్రారంభించిన దూడ ఆపరేషన్ 12 గంటలవరకు ఏకధాటిగా 5 గంటల పాటు , 5 రకాల శస్త్రచికిత్సలతో దూడకు పోస్తున్న ప్రాణాన్ని. వైద్యం కోసం వచ్చిన జంతు యజమానులు అబ్బురంగా తిలకించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. పశువుల యజమానులు పశువులను కొట్టాల్లోనే కొట్టివేయాలని, కుక్కల అరుపులు వినిపిస్తే తక్షణమే చేతి కర్రల రక్షణ సహాయంతో బైటకు రావాలని, అలాగే వీది కుక్కలకు ఇండ్లముందు ఆహారం ఇవ్వకూడదని, ఎవరైనా కుక్కలకు ఆహారం ఇవ్వాలని అనుకుంటే ఊరికి దూరంగా ఖాళీ ప్రాంతాల్లో ఏర్పాటు చెయ్యాలని సూచించారు. శస్త్రచికిత్స లో కోదాడ మండల పశు వైద్యాధికారి డా విజయ మధు, సంచార పశువైద్యశాల పశువైద్యాధికారి డా వినయ్, సిబ్బంది కరుణ్, రాజేష్, పాల్గొన్నారు.

# తెలంగాణ హక్కుల సాధనలో ఎంపీల వైఫల్యం
# కేంద్రంపై మండిపడ్డ కేపీ వివేకానంద్


**విభజన హామీలు నెరవేర్చడంలో నిర్లక్ష్యం**
**బయ్యారం ఉక్కు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ట్రైబల్ యూనివర్సిటీపై ప్రశ్నలు**




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, విభజన హామీల సాధనలో రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు విఫలమయ్యారని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తీవ్ర విమర్శలు చేశారు. బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై, రాష్ట్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 18 మంది ఎంపీలు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం సమర్థంగా పోరాడలేకపోయారని విమర్శించారు. ముఖ్యంగా విభజన చట్టంలో పొందుపరిచిన హామీల అమలులో పూర్తిగా వైఫల్యం కనిపిస్తోందన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం స్థాపన, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించిన హామీలు ఇంకా నెరవేరలేదని, ట్రైబల్ యూనివర్సిటీ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు జాతీయ ప్రాజెక్టులు మంజూరు అవుతున్నా, తెలంగాణకు ఒక్కటి కూడా దక్కకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా, రాష్ట్రానికి ఒక సైనిక్ స్కూల్ గానీ, నవోదయ పాఠశాల గానీ మంజూరు కాలేదని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను కూడా సరైన విధంగా అందించడంలో కేంద్రం నిర్లక్ష్యం చూపుతోందన్నారు. ప్రాణహిత ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తే రాష్ట్రానికి ఎంతో మేలు జరిగేదని పేర్కొన్నారు. కేంద్రంలో పదవులు చేపట్టిన నాయకులు తెలంగాణ హక్కుల కోసం పోరాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను నిర్వర్తించడం లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర మంత్రులు, ఎంపీలు స్పందించి తెలంగాణ గొంతుకను పార్లమెంట్‌లో బలంగా వినిపించాలని కేపీ వివేకానంద్ కోరారు.

# దాహంతో 'ఝురి' కాలనీ విలవిల
# నాలుగేళ్లుగా అందని భగీరథ నీరు!

**- పట్టించుకోని అధికారులు..**
**- గుంతలమయమైన రోడ్లతో ప్రాణసంకటంగా మారిన ప్రయాణం**





తానూర్, ఎప్రిల్ 03(విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ భగీరథ' పథకం ఆ కాలనీ వాసులకు మాత్రం అందని ద్రాక్షలా మారింది, నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ఝురి(బి) గ్రామ ఎస్సీ కాలనీలో గత నాలుగు సంవత్సరాలుగా గుక్కెడు మంచి నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు,అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

–నాలుగేళ్లుగా అదే పరిస్థితి..

గ్రామంలోని ఎస్సీ కాలనీకి మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని స్థానికులు వాపోతున్నారు, ఈ విషయమై గతంలోనే భగీరథ ఏఈ దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఒకవైపు ఇంటింటికీ నల్లా అని ప్రభుత్వం చెబుతున్నా, ఇక్కడ మాత్రం నాలుగేళ్లుగా చుక్క నీరు రాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు..

–అరకొర పనులు.. పెరిగిన ప్రమాదాలు

నీటి సమస్య ఒకవైపు ఉంటే, మిషన్ భగీరథ పైపులైన్ పనుల పేరుతో చేసిన తవ్వకాలు మరో శాపంగా మారాయి, పైపులైన్ వేయడం కోసం ఉన్న సిసి రోడ్లను, బ్రిడ్జిలను తవ్వి అలాగే వదిలేశారు, పనులు పూర్తి చేయకుండా రోడ్డు మధ్యలో తవ్విన గుంతలను పూడ్చకపోవడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు..

–రాత్రి వేళల్లో నరకం:

వీధి దీపాలు సరిగ్గా లేని సమయంలో ఈ గుంతలు కనిపించక చాలా మంది అందులో పడి గాయపడ్డారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు,"మా కాలనీకి వెంటనే మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి,తానూర్ ఎంపీడీవో, నిర్మల్ జిల్లా డిఎల్పీవో ప్రత్యేక దృష్టి సారించి మా ఎస్సీ కాలనీ సమస్యలను పరిష్కరించాలని, అలాగే ధ్వంసమైన రోడ్లను వెంటనే బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు..

# డీసీసీ ప్రధాన కార్యదర్శిగా రోడ్డ శారద నియామకం





బెల్లంపల్లి ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): బెల్లంపల్లి పట్టణానికి చెందిన రోడ్డ శారదను మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రధాన కార్యదర్శిగా నియమించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన డీసీసీ ఎంపిక కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆమె నియామక పత్రం అందుకున్నారు.

ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావత్, రాష్ట్ర ఆబ్కారీ మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు. రోడ్డ శారద మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించి, ప్రజలకు చేరువయ్యేలా పనిచేస్తానని చెప్పారు. అలాగే మహిళలకు రాజకీయాల్లో మరింత అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగమైన గ్యాస్ సబ్సిడీ అంశంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన సబ్సిడీ ఇప్పటికీ అందడం లేదని, ఈ విషయంపై మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలు ప్రశ్నించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రజలకు గ్యాస్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# భక్తుల రద్దీ దృష్ట్యా సలేశ్వరం జాతర పొడిగింపు అవసరం

**సౌకర్యాల లేమిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 03 ఏప్రిల్ 2026: అత్యంత పవిత్ర క్షేత్రంగా పేరొందిన సలేశ్వరం జాతరను మరో రెండు రోజులు పొడగించాలని జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు భారీగా స్వామి వారి దర్శనార్థం వస్తున్నారని తెలిపారు. జాతర రోజులు తక్కువగా ఉండటంతో భక్తుల రద్దీ పెరిగి, చాలామంది దర్శనం లేకుండానే వెనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యాలపై ప్రభుత్వం మరింత శ్రద్ధ చూపాలని, పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం బాధాకరమని, గతంలో శ్రీశైలం, అయ్యప్పస్వామి క్షేత్రాల్లో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. భక్తులకు సరైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, నియంత్రణ పేరిట లాఠీచార్జ్ చేయడం సమంజసం కాదని ప్రశ్నించారు. గతంలో జాతరను 9 రోజులు, తర్వాత 5 రోజులు నిర్వహించి, ప్రస్తుతం 3 రోజులకు కుదించడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. అలాగే ఫారెస్టు అధికారులు వాహనాలకు రూ.500 టోల్ ఫీజు, భక్తుల వద్ద ఒక్కొక్కరికి రూ.30 వసూలు చేస్తున్నప్పటికీ, తగిన సౌకర్యాలు అందించడం లేదని అన్నారు. ఆలయాల వద్ద భక్తుల మనోభావాలకు భంగం కలిగితే సహించబోమని హెచ్చరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సలేశ్వరం జాతరను కనీసం మరో రెండు రోజులు పొడగించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఎముక జంగయ్య పత్రికా ముఖంగా కోరారు.

# వేసవిలో దాహార్తి తీర్చే చలివేంద్రాలు మానవ సేవే మాధవ సేవ: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**గాజుల రామారం హెచ్ఏఎల్ కాలనీలో లలితా భక్త మండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3(విజన్ ఆంధ్ర): వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చలివేంద్రాల ఏర్పాటు సమాజానికి ఎంతో అవసరమని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం 125వ డివిజన్ గాజుల రామారం పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో శ్రీ లలిత భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం నిజమైన మానవ సేవగా, అదే మాధవ సేవగా భావించాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని, ప్రజల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, లలితా భక్త మండలి సభ్యులు ప్రమీలా, లక్ష్మీ సామ్రాజ్యం, విజయలక్ష్మి, కళ్యాణి, అనిత, ధనలక్ష్మి, సంధ్య, సుమతి, అరుణ, భారతి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు ఆంజనేయులు, వీరయ్య చౌదరి, పానకాలు, సుమన్, మహేష్, మధుసూదన్ రావు, మూర్తి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, చిన్న చౌదరి, రాములు గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, నవీన్ దండుగుల, మల్లేష్, సంగమేష్, ప్రసాద్, శివా నాయక్, గౌస్ తదితరులు హాజరయ్యారు.

# మేడారం ఘటనకు మంత్రి సీతక్క, పొంగులేటి, కొండా సురేఖదే బాధ్యత : రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి

**-ఒక కాలు పూర్తిగా కోల్పోయి..**
**మరో కాలు విరిగిపోయి దయనీయ స్థితిలో బాలుడు యువన్**
**- పది వేలు ఇచ్చి చేతులు దులుపుకున్న సర్కారు**
**- కాసులు, కమిషన్లకు కక్కుర్తి పడి మేడారంలో నాసిరకం పనులు**
**- బాలుడి జీవితం అంధకారమవడానికి ముమ్మాటికి ముగ్గురు మంత్రులదే బాధ్యత**
**- హాస్పిటల్ ఖర్చులు, బాలుడి తల్లిదండ్రులకు ప్రభుత్వ ఉద్యోగం, బాలుడికి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్.**



ములుగు ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడారం గద్దెల దగ్గర ప్రమాదానికి ముమ్మాటికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించాలని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. హన్మకొండలోని హాస్పిటల్ లో ట్రీట్మెంట్ పొందుతున్న మేడాం పూజారి కుమారుడు బాలుడు యువన్ ను ఆయన పరామర్శించారు. బాలుడి కుటుంబసభ్యులు తమ గోడు చెప్పుకుని కన్నీటి పర్యంతమయ్యారని ఆయన అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో, కాసుల కక్కుర్తితో ప్రమాదం జరిగి పసివాడు ఓ కాలును కోల్పోయి.. మరో కాలు విరిగిపోయి ఉంటే ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ.10 వేలు చేతిలో పెట్టి చేతులు దులుపుకుని పోవడం దుర్మార్గమన్నారు. వందేళ్లు నిలిచిపోయేలా నిర్మాణాలు చేపడుతున్నామని గప్పాలు చెప్పుకుని గాలికి ఊడిపోయే నిర్మాణాలు చేపట్టారని సతీష్ రెడ్డి ఆరోపించారు. కమిషన్లు పంచుకుని కాసుల కక్కుర్తితో వ్యవహరించిన మంత్రులు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ తప్పు ఒప్పుకోవాలని.. ఆ పసివాడిని చూసి అయినా మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. బాలుడికి ప్రస్తుతం అయ్యే వైద్య ఖర్చులన్ని ప్రభుత్వమే భరించాలని హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యాక అతడి భవిష్యత్ కోసం కూడా ప్రభుత్వం కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాలుడి తల్లిదండ్రులిద్దరు చదువుకున్న వారేనని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాలుడు యువన్ ఒక కాలు పాదం పూర్తిగా తీసేయడంతో అతని భవిష్యత్ అంధకారంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. మరో కాలు కూడా విరిగిపోవడంతో దానికి సర్జరీ చేశారన్నారు. దీంతో బాలుడి భవిష్యత్ పూర్తిగా అంధకారమై పోయిందన్నారు. అయిన వాటికి కాని వాటికి సిట్ లు సీబీఐసీడీలు అంటున్న రేవంత్ రెడ్డి మేడారం ఘటనపై సిట్ వేయాలని డిమాండ్ చేశారు. కాసులకు కక్కుర్తి పడి కమిషన్లు మింగేసి నాసి రకం పనులు చేసింది ఎవరు? దానికి సహకరించింది ఎవరో తేల్చి కఠినంగా శిక్షించాలని ఆయన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సెలవు దినాల్లో జోరుగా ఇసుక, మోరం రవాణా

**ప్రభుత్వ ఖజానాకు గండి**



సారంగాపూర్,మర్చి (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లో జోరుగా అక్రమ ఇసుక మొరం రవాణా జరుగుతుంది. మండలంలోని యాంకర్ పేల్లి,వంజర్ గ్రామలో చుట్టుపక్కల గ్రామంలో వాగు నుండి ఇసుక దోపిడి దారులు పెద్ద మొత్తంలో ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సెలవు ఉండడంతో ఇసుక మాఫియా ఆసరా తీసుకొని స్వర్ణ పరిహాక వాగులో ఇసుకను తీసుకువెళ్లి డంపు చేస్తున్నారు. వీరి ఆగడాలను అడ్డుకట్ట చేయలేక పోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి తావిస్తుంది.వెంటనే దీనిపై చర్య తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

# రాములమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర ): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లోని పాలిటెక్నిక్ కళాశాల ఏరియాలో ని శ్రీ రామమ్మ గుడి నిర్మాణానికి డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన డివిజన్ లోని ప్రతి ఒక్క పనిని ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటు 11వ డివిజన్ ని కార్పొరేషన్ లొనే అభివృద్ధి లో ముందు ఉంటుంది అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడి అధ్యక్షులు యశోద, పాలకొండ హరిత, కల్పన, శోభారాణి, శ్రీనివాసులు, బుచ్చన్న, ఛందోయ్ జి, చంద్ర శేఖర్, మోహిబన్న, పెద్ద రాము, ప్రభాకర్, గోపాల్, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విజయమోహన్, జమన్న, రాజు, అంజి, అంబాజి, శ్రీనివాసులు, మరియు ప్రజలు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు

### ఏసీపీ కిరణ్ కుమార్

మందమర్రి, ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర) మండల కేంద్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ శుక్రవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ఎన్నికల విధుల్లో 4 గురు ఏసీపీలు, 23 సీఐలు, 46 ఎస్ఐ లతో పాటు మొత్తం 485 మంది పోలీస్ సిబ్బంది, 4 టీజీఎస్పీ ప్లాటూన్లు పాల్గొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత

గద్వాల ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా లో ప్రభుత్వ పరంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 05-04-2026 తేదీన ఉదయం 10:00 గంటలకు డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయుటకు జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## భారత దేశ దిక్సూచి అంబేద్కర్...



మర్పల్లి,ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని విగ్రహం వద్ద శుక్రవారం 'నిత్య పూలమాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, నవాబ్ పేట అంబేద్కర్ మండల అధ్యక్షుడు ఆనందం,దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్,కార్యకర్తలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ ప్రతిరోజూ పూలమాలలు వేసి నివాళులర్పించడం అభినందనీయమని కొనియాడారు. వారి మార్గదర్శకత్వంలో ముందుకు సాగడమే మనం ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు., వైస్ ప్రెసిడెంట్ నింగి జాన్, శేఖర్, మల్లేశం, కృష్ణ, నర్సింహులు, ప్రసాద్ అపిసర్, బీ శంరావు, రత్నం, సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్, ప్రభాకర్, వెంకట్, రమేష్,భారత్, శ్రీను, ప్రవీణ్, చంటి, శేఖర్, కోహిర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాట్లవాయి రథోత్సవం



రాయికల్, ఏప్రిల్ 3,(విజన్ ఆంధ్ర): రాయికల్ మండలంలోని తాట్లవాయి గుట్టపై ఉన్న చారిత్రక రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా రథోత్సవం ఘనంగా జరిగింది. అర్ధరాత్రి నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వేదమంత్రాల నడుమ సీతారామలక్ష్మణ, ఆంజనేయుల ఉత్సవ విగ్రహాలను రథంపై అలంకరించి ప్రాంగణం చుట్టూ ఊరేగించారు.

జగిత్యాల, నిర్మల్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని నామస్మరణతో భక్తిశ్రద్ధలతో ఉత్సవాన్ని నిర్వహించారు. త్రేతాయుగంలో శ్రీరాముడు వనవాస సమయంలో ఇక్కడ బస చేసినట్లు స్థానిక విశ్వాసం ఉంది. గుట్టపై ఉన్న గుహలో రామబాణంతో నీరు వెలువడిందనే కథనం భక్తుల్లో ప్రత్యేక నమ్మకంగా ఉంది.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత



బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 3( విజన్ ఆంధ్ర ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం బూర్గంపహడ్ మండల పరిధిలోని జింకలగూడెం గ్రామం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక ఇసుక లారీని గత రాత్రి si మేడ ప్రసాద్ ఆదేశానుసారం తమ పోలీస్ సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించిన వైనం. గత రాత్రి గొమ్మూరు ర్యాంప్ ఐదు ట్రాక్టర్ లు ఒక బుల్ ఏర్పాటు చేసి 11 గంటల నుండి మూడు గంటల వరకు అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది అని పోలీసులకు సమాచారం ఇచ్చిన ఒక్క ట్రాక్టర్ కూడా పట్టుకొని పరిస్థితి. గొమ్మూరు లో జరిగే అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ లను పట్టుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో..??

# నకిలీ పాస్‌బుక్‌తో భారీ మోసం..

### రూ.31.80 లక్షలు కొల్లగొట్టిన గ్యాంగ్ బట్టబయలు

### యజమాని వేషం వేసి భూమి అమ్మకం ఐదుగురు అరెస్ట్




బెల్లంపల్లి, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర ): భూమి పేరుతో నకిలీ పత్రాలు సృష్టించి లక్షల రూపాయలు దోచుకున్న మోసగాళ్ల ముఠాను పోలీసులు బట్టబయలు చేశారు. మంచిర్యాలకు చెందిన సంగం సాగర్‌ను లక్ష్యంగా చేసుకుని మోసం చేసిన ఈ కేసులో ఐదుగురిని తాళ్ల గురిజాల పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం, లాశెట్టి సతీష్ ప్రధాన నిందితుడిగా, అతనితో పాటు రామటెంకి హరికృష్ణ, రామటెంకి శివకుమార్, కామెరా రాజు, కట్టా పవన్ కుమార్ కలిసి పథకం రచించారు. బుధకాలన్ శివారు ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూమిపై కన్నేసిన ఈ ముఠా, అసలు యజమాని రాంపల్లి గణేష్ పేరుతో నకిలీ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు సృష్టించింది. ఆ తరువాత లాశెట్టి సతీష్, గణేష్‌గా నటిస్తూ బాధితుడిని నమ్మించి భూమి అమ్మకానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో విడతల వారీగా రూ.31,80,000 వసూలు చేసి పరస్పరం పంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది. పోలీసులు వేగంగా స్పందించి నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచి అనంతరం రిమాండ్ కు పంపినచ్చినట్లు తెలిపారు . నకిలీ పత్రాలు తయారు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ హెచ్చరించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ముసుగులో అక్రమ ఇసుక దందా..

**- పగలు ఫీల్డ్ అసిస్టెంట్ రాత్రి ఇసుకాసురుడు...**
**-టాస్క్ ఫోర్స్ పోలీసులకు దొరికిన ఫీల్డ్ అసిస్టెంట్ ట్రాక్టర్...**
**-జిల్లా అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి**



చిలిపిచేడ్ ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): పగలు ప్రజాసేవక వృత్తిలో ఉన్నానంటూ ప్రగల్బాలు పలుకుతూ రాత్రి అయితే చాలు ఇష్టానుసారంగా ఇసుక బకాసురునిగా బండపోతుగల్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ అవతారం ఎత్తాడు. అక్రమ దందా నే తన ప్రవృత్తిగా మార్చుకొని అధికారుల కన్నుల్లో ఇసుకగొడుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ ఇసుక దందా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఎట్టకేలకు విషయాన్ని తెలుసుకున్న పోలీసు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి చిలిపిచేడ్ మండలం బండపోతుగల్ గ్రామ శివారులో గల మంజీరా నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను వారు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు అక్రమ రవాణా చేస్తున్న గాదె యాదగిరి అజ్జమర్రి, కొట్టాల ప్రభాకర్ బండ పోతూగల్ ఫీల్డ్ అసిస్టెంట్ వ్యక్తులు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నర్సింలు తెలిపారు. జిల్లా అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాడని మండల వనరులు కాపాడాల్సిన బాధ్యత పోయి మండల ఖజానాను డ్యూటీ చేస్తున్నాడని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## సింగరేణి లో దళిత కార్మికులకు అవమానం : బాధితుల ఆరోపణలు



బెల్లంపల్లి ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర ): మందమర్రి డివిజన్‌లోని కేకే ఓసీ ప్రాంతంలో దళిత కార్మికులపై జరిగిన అవమానకర ఘటన తీవ్ర కలకలం రేపింది. సింగరేణి సంస్థకు చెందిన కొంతమంది క్లర్క్‌లు మధ్యాహ్న భోజనం కోసం వెయిటింగ్ రూమ్‌కు వెళ్లగా, అక్కడికి చేరుకున్న అధికారులు వారిని అడ్డుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితుల కథనం ప్రకారం, ఎస్ఓ, వెల్ఫేర్ ఆఫీసర్, మేనేజర్‌లు కలిసి "ఇక్కడ భోజనం చేయడానికి అనుమతి లేదు చెట్ల కింద గానీ, పుట్టల కింద గానీ వెళ్లి భోజనం చేయండి" అంటూ అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారం కార్మికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ ఘటనపై బెల్లంపల్లి 16వ వార్డు కౌన్సిలర్ మత్తమారి రాయమల్లు, టిబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ యుగంధర్‌తో పాటు ఇతర కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. దళిత కార్మికుల పట్ల ఇలాంటి వివక్షత అసహ్యకరమని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, మందమర్రి జీఎం వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. లేనిపక్షంలో తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కార్మికులు హెచ్చరించారు. ఈ ఘటన సింగరేణి సంస్థలో కార్మికుల మధ్య ఉద్రిక్తతను పెంచగా, యాజమాన్యం స్పందనపై అందరి దృష్టి నెలకొంది.

# సంగమేశ్వరం వెళ్లే టూరిస్ట్‌లు తప్పకుండ లైఫ్ జాకెట్లు ధరించాలి!

**లైఫ్ జాకెట్లు లేని టూరిస్ట్ లను బోట్లలో అనుమతించవద్దు!**
**మర బోట్ల యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం**
**జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ**



కొల్లాపూర్ ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): తెలంగాణ లో ఉన్న సోమశిల నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న సంగమేశ్వరం కు పర్యాటకుల రద్దీ పెరగడంతో జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ , గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి వెంకటస్వామి గార్లు బోట్లను సందర్శించారు. లైఫ్ జాకెట్లు లేకుండా టూరిస్ట్ లు ప్రయాణించడంతో ప్రతి ఒక్క టూరిస్ట్ లు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని లైఫ్ జాకెట్లు ధరించని టూరిస్ట్ లను బోట్ల లో ఎక్కించవద్దని వారు టూరిస్ట్ పోలీస్ లను ఆదేశించారు. బోట్ల యజమానులు లైఫ్ జాకెట్లు టూరిస్ట్ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని, బోట్ల లో స్థాయికి మించి ఎక్కువ మంది టూరిస్ట్ లను ఎక్కించవద్దు అని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే బోట్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూరిస్ట్ కానిస్టేబుల్ శివ శంకర్ , శివ ప్రసాద్ ఉన్నారు.

## సింగిరెడ్డిపాలెంలో సోషల్ ఆడిట్ సెగ: రూ. 24 లక్షల గోల్‌మాల్.. మాజీ వీఓఏ వాదనతో మలుపు!



పెన్ పహాడ్, ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర): శాంతికోటలా ఉండే గ్రామంలో ఒక్కసారిగా అలజడి రేగింది. ఏళ్ల తరబడి సాగిన మహిళా సంఘాల లావాదేవీల్లో భారీ అక్రమాలు జరిగినట్లు సోషల్ ఆడిట్ బాంబు పేల్చింది. ఏకంగా రూ. 24 లక్షల నిధులు దారిమళ్లాయనే ఆరోపణలు ఇప్పుడు మండల వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి.

అసలేం జరిగింది?

సింగరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఒగ్గు కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సోషల్ ఆడిట్‌లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2018 నుంచి 2023 మధ్య కాలంలో 28 మహిళా సంఘాలకు సంబంధించిన రూ. 24,18,244 లెక్క తేలకపోవడంతో, ఆ నిధుల దుర్వినియోగానికి మాజీ వీఓఏ (ఊా) గణేష్ బాధ్యుడంటూ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. డీఆర్‌పీలు అనిల్, కిషోర్ చేపట్టిన ఈ విచారణ గ్రామంలో పెను తుపానును రేపింది.

నేను బలిపశువును: మాజీ వీఓఏ సంచలన వాదన

ఈ ఆరోపణలపై మాజీ వీఓఏ పేర్ల గణేష్ స్పందిస్తూ తనపై జరుగుతున్నది కుట్ర అని ఆరోపించారు. క్రైమ్ థ్రిల్లర్‌ను తలపించేలా ఆయన వెల్లడించిన వివరాలు ఇప్పుడు విచారణను కొత్త మలుపు తిప్పాయి.

నిబంధనల అతిక్రమణ: "2023లో నన్ను తొలగించే వరకు ఒక్క రూపాయి కూడా బాకీ లేదు. కనీసం నోటీసు ఇవ్వకుండా, నా వివరణ తీసుకోకుండానే నన్ను విధుల్లోంచి తొలగించారు" అని ఆయన వాపోయారు.

అప్పుగా తీసుకున్నాను: ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తంలో సుమారు రూ. 15 లక్షలను సభ్యుల అనుమతితో, ప్రామిసరీ నోట్లు రాసి ఇచ్చి అప్పుగా తీసుకున్నానని, దానికి నెలనెలా వడ్డీ కడుతున్నానని స్పష్టం చేశారు.

అడ్వాన్స్ చెల్లింపులు: మిగిలిన సొమ్మును సొంతానికి వాడుకోలేదని, వెనుకబడిన సంఘాల సభ్యులు డబ్బు కట్టకపోతే గ్రామంలో ఎవరికీ 'శ్రీనిధి' రుణాలు రావనే కారణంతో, అధికారుల ఒత్తిడి మేరకు ఇతర సంఘాల బకాయిలను తానే అడ్వాన్స్‌గా చెల్లించానని సంచలన వ్యాఖ్యలు చేశారు.

అసంపూర్తిగా ఆడిట్?

గ్రామంలో ఇంకా 60 మంది సభ్యుల ఇళ్లకు తాళాలు వేసి ఉండటంతో వారి ఆడిట్ పూర్తి కాలేదని, అధికారులు సమగ్ర విచారణ జరిపితే అసలు నిజాలు బయటకు వస్తాయని గణేష్ డిమాండ్ చేస్తున్నారు. ముందుగానే డబ్బులు కట్టడం వల్ల అది బకాయిలా కనిపిస్తోందే తప్ప, అది అవినీతి కాదని ఆయన వాదిస్తున్నారు. మహిళా సంఘాల సొమ్ము నిజంగానే పక్కదారి పట్టిందా? లేక నిబంధనల సాకుతో ఒక వ్యక్తిని బలి చేస్తున్నారా? అధికారుల పూర్తిస్థాయి విచారణలో ఈ 'సింగిరెడ్డిపాలెం ఫైనాన్షియల్ మిస్టరీ' వీడే అవకాశం ఉంది.

## గాంజా గస్తీ పై పోలీసుల స్పెషల్ డ్రైవ్




ముధోల్ ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో గాంజా గస్తీలో భాగంగా పలు పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లో సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, గ్రామస్తులకు ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి సేవించడం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని దానివల్ల జరిగే పరిణామాల గురించి వివరంగా తెలియజేశారు. గంజాయి నిర్మూలనకు పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు పక్కనే వైన్స్ షాపులు

**షాపుల ముందు ఇష్టానుసారంగా రోడ్డుపై ద్విచక్ర వాహనాల పార్కింగ్**
**తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి,చర్యలు తీసుకోవాలి**




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 3: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక జాతీయ రహదారిపై సిద్దిపేట రోడ్డు నుండి పోతారం ఎస్ గ్రామం ఎంట్రన్స్ వరకు వైన్ షాపులు రోడ్డు ప్రక్కన ఉండటం, అంతేకాకుండా రోడ్లపై వైన్స్ షాప్ ల బోర్డులు సైతం పెడుతున్నారు. దింతో స్థానిక మద్యం ప్రియులే కాకుండా ప్రయాణాలకు శుభకార్యాలకు వెళ్లి మద్యం ప్రియులు, షాప్ లకు వచ్చే మద్యం ప్రియులు పార్కింగ్ స్థలం లేక రోడ్డుపై ఇష్టానుసారంగా వాహనాలు నిలుపుతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని జాతీయ రహదారి లోపల వైన్ షాపులు ఉండాలని ఎన్ని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారిపై రోడ్డు మీదనే ఆనుకొని వైన్ షాపులు ఉండడం షాప్‌లకు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రోడ్డు మీదనే ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారని దీంతో ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది కలుగుతుందని, గొడవలు కూడా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా వైన్స్ లలో సిట్టింగ్ ఉండడంతో తాగి ఇష్టానుసారంగా వాహనాలు నడపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం రహదారికి లోపల రెండు వందల మీటర్ల దూరంలో పార్కింగ్ స్థలం ఉన్నచోట వైన్స్ లకు పర్మిషన్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పైన ఉన్న వైన్ షాపులు లోపలికి తరలించాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల సౌకర్యం కోసం అచ్చంపేట పట్టణంలో రేషన్ షాపు ఏర్పాటు

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**
**రెండు వార్డులకు కలిపి ఒక రేషన్ షాప్**
**నూతన షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే**



అచ్చంపేట ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) : ప్రజల సౌకర్యార్థం కోసం అచ్చంపేట పట్టణంలో ఒకే చోట కాకుండా అన్ని కాలనీలో రేషన్ షాపులు ఏర్పాటు చేయడం జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు శుక్రవారం అచ్చంపేట పట్టణంలో 20 వార్డులకు గాను రెండు వార్డులు కలిపి ఒక రేషన్ షాపు మొత్తం 10 షాపులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు పట్టణ ప్రజల అభ్యర్థన మేరకు అచ్చంపేట పట్టణంలో నూతనంగా రేషన్ షాపులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు అచ్చంపేట పట్టణంలో ఇప్పటికి 4 రేషన్ కార్డులు నూతనంగా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు అదేవిధంగా 2000 కొత్త వీళ్లను పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు ప్రజల సౌకర్యార్థం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని విధాలుగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాసిల్దార్ సైదులు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు గ్రంధాలయ చైర్మన్ రాజేందర్ మాజీ ఎంపీపీ రామనాథం మహిళా నాయకురాలు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

## గంజాయి నిర్మూలన అందరి బాధ్యత : ఎస్సై శ్రీకాంత్



సారంగాపూర్, మార్చ్ 3 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో కిరాణా దుకాణాల పై ఎస్సై శ్రీకాంత్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్థానిక ప్రజల వ్యాపారులతో కలిసి గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పూర్తిగా నిరోధించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరం అని తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయం, వినియోగం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనుమానస్పద కార్యకలాపాలు నిషేధిత పదార్థాల విక్రయం జరగకుండా కట్టుదిట్టమైన పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు. నీ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రేమ్ సింగ్, మాధవ్, వినీల్ రెడ్డి, లింగారం, శ్రీలత పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ఆలయాన్ని ఇస్కాన్ ఆధ్వర్యంలో పునర్నిర్మించేందుకు భూమి పూజ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో రాంపూర్ రోడ్డులో గల బొంబాయి జిన్నింగ్ మిల్లులోని శ్రీకృష్ణ ఆలయాన్ని ఇస్కాన్ ఆధ్వర్యంలో పునర్నిర్మించేందుకు భూమి పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ఆలయ ప్రభుజీ ప్రనవనంద అథితులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ జీర్ణోద్ధరణకు శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి చెందిన మ్యాప్ను ఛైర్పర్సన్ దంపతులు పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవనం కలుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మహేష్ కుమార్ కేతన్, ప్రముఖులు బండారి సతీష్, మడావి రాజు, బండారి దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏ ఎస్పీ చైతన్య రెడ్డి



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 3 ( (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్ కామారెడ్డి ఎ ఎస్పి చైతన్య రెడ్డి శుక్రవారం తనకి చెశారు. పోలీస్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిఐ సంపత్, ఎస్సై ఎం ప్రభాకర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ పోలీస్... మీ పోలీస్

## బాసర ఐఐఐటీ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 03,(విజన్ ఆంధ్రా); ఈరోజు బాసరలోని ఐఐఐటీ (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)ను సందర్శించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, వైస్ ఛాన్సిలర్ గోవర్ధన్ ఇంకా ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# స్టేషన్ లో అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 03, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్ లో గురువారం మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తున్న 46.85 కిలోల గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి మనీషా నెహ్రా మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం ఎస్ఐ పిట్ట రాజేష్ సిబ్బందితో కలిసి పట్టణంలో సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఘన్‌పూర్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నప్పుడు ఒక పురుషుడు, ఒక మహిళ ఐదు బ్యాగులతో అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గమనించారు. పోలీసులు వారిని ప్రశ్నించేందుకు ముందుకు వెళ్లగా, పోలీసుల రాకను గుర్తించిన ఆ ఇద్దరు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. అయితే అప్రమత్తంగా స్పందించిన పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా అందులో భారీగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల విచారణలో నిందితులు సత్యరంజన్ బారెల్, దీప్తి మాయి స్వెన్లుగా గుర్తించారు. వారు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుంచి మహారాష్ట్రలోని ముంబాయి దాదర్ ప్రాంతానికి గంజాయిని అక్రమంగా తరలించి విక్రయించడం ద్వారా అధిక లాభాలు పొందాలని యత్నిస్తున్నట్లు అంగీకరించారు. మొత్తంగా నిందితుల వద్ద నుంచి సుమారు 46.85 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అదనంగా రెండు మొబైల్ ఫోన్లు, రూ 2,690 నగదు, ట్రైన్ టికెట్ ను కూడా పోలీసులు జప్తు చేశారు. పట్టుబడిన గంజాయి మార్కెట్ విలువ సుమారు రూ 23.20 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ ఘటనపై ట్రైనీ ఐపీఎస్ అధికారి మనీషా నెహ్రా పర్యవేక్షణలో నిందితులపై మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఽ

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

**- వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం**

**- మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి**

మహబూబ్ నగర్,ఏప్రిల్ 3 : బీసీలకు,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్లు మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గొర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు. రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

# పిప్పిరి సభకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఈనెల 6న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈనెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు అనిల్ జాదవ్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఈనెల 6న ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. బోథ్ నియోజకవర్గంలో సుమారు రూ.1200 కోట్ల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అలాగే బాసర సరస్వతి దేవాలయ అభివృద్ధికి రూ.300 కోట్లు, 2027 గోదావరి పుష్కరాల కోసం రూ.500 కోట్లతో కుంభమేళా తరహాలో ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా రూ.600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. సభకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**పిప్పిరి సభను విజయవంతం చేయాలి**
**మంత్రి వివేక్ వెంకటస్వామి**

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎక్కడా లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, పార్టీ శ్రేణులకు సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఈ సభ మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, తాగునీరు వంటి సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ అభివృద్ధిపై సీఎం దృష్టి**
**ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. సాగునీటి, విద్యా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సుమారు రూ.600 కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. పిప్రి సభలో కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు అయితే ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని కోరారు.

**ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు**
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 6న మధ్యాహ్నం 2:00 గంటలకు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చేరుకుని, అనంతరం సభా ప్రాంగణంలో అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ప్రసంగంతో పాటు లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు.

మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులు, సీఎం కప్ అవార్డుల ప్రదానం, గ్రామ పంచాయతీలకు ఐఎస్ఓ సర్టిఫికేషన్లు అందజేయనున్నట్లు వివరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష , ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో జిల్లా ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేయాలి

**- క్రీడాకారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు**

**- సీఎం కప్ విజేతలకు అభినందన సభ**

**- అంతర్జాతీయ క్రీడాకారులు గూగులోత్ సౌమ్య, హుస్సాముద్దీన్ లకు ఘనంగా సత్కారం**



నిజామాబాద్, ఏప్రిల్ 03 : (విజన్ ఆంధ్ర )సరిపడా సౌకర్యాలు లేనప్పటికీ క్రీడా రంగంలో నిజామాబాద్ జిల్లా అద్వితీయ ప్రతిభను కలిగి ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ జిల్లాకు చెందిన హుస్సాముద్దీన్, గుగులోత్ సౌమ్య, యెండల సౌందర్య, నిఖత్ జరీన్ వంటి ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ నిజామాబాద్ కు ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారని కొనియాడారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడాకారులు ముందుకుసాగాలని, నిజామాబాద్ జిల్లా ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేయాలని సూచించారు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ 2025 క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. వివిధ అంశాలలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ అభినందిస్తూ, వారికి మెడల్స్, బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

నిజామాబాద్ జిల్లా వాసులైన అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు, అర్జున అవార్డు గ్రహీత హుస్సాముద్దీన్, భారత ఫుట్ బాల్ జట్టు కెప్టెన్ గుగులోత్ సౌమ్యలు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వీరిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అద్భుతమైన ప్రతిభా పాటవాలు కలిగిన అనేక మంది క్రీడాకారులు ఈ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తుండడం గొప్ప విషయమని అన్నారు. తాను కూడా కళాశాలలో చదివే రోజుల్లో స్విమ్మింగ్ లో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జిల్లాలో క్రీడా సదుపాయాల మెరుగుదలకు, ఇండోర్, అవుట్ డోర్ స్టేడియంల ఏర్పాటు కోసం జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక కృషి చేస్తామని, వీటి ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

సీ.ఎం కప్ క్రీడా పోటీల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 31,353 మంది క్రీడాకారులు వివిధ దశలలో పాల్గొనడం ద్వారా జిల్లాను మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. 2700 మంది జిల్లాకు చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో వివిధ అంశాలలో పాల్గొని 53 పతకాలు సాధించడం జరిగిందన్నారు. వీటిలో 12 బంగారు పతకాలు, 11 వెండి పతకాలు, 33 కాంస్య పతకాలు ఉన్నాయని, తద్వారా నిజామాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో టాప్5 లో నిలిచిందని అభినందించారు. కోచ్ లు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మరింతగా రాణిస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపాలని కలెక్టర్ ఉద్బోధించారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపితే, అద్భుత అవకాశాలు దక్కుతాయని, ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని సూచించారు. ఉద్యోగ నియామకాలతో పాటు, ఉన్నత విద్యావకాశాలలోనూ స్పోర్ట్స్ కోటా కింద ప్రవేశాలు పొందవచ్చని అన్నారు. విద్యార్థులను, యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు తమ నైపుణ్యాలను మరింతగా మెరుగుపర్చుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సీ.ఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభను చాటేలా విద్యార్థులను తీర్చిదిద్దిన కోచ్ లను, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బందిని, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డివైఎస్ఓ పవన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగమణి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ బొబ్బిలి నర్సయ్య, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బాసర పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

**- కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం**

**- రాష్ట్ర ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ మంత్రి (జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి) జూపల్లి కృష్ణారావు**



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 03,(విజన్ ఆంధ్రా); రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 6వ తేదీన బాసర పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ముందుగా బాసర చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో పాటు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు మంత్రులకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఆలయ అభివృద్ధి పనులు చేపట్టబోయే ప్రాంతాల వివరాలను మంత్రులకు వివరించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్న ప్రదేశాలను మంత్రులు పరిశీలించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రాజన్న అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాసర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.300 కోట్లతో దేవాలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అలాగే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ నెల 6న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముధోల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీలు సాయి కిరణ్, ఉపేంద్ర రెడ్డి, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, ఆలయ ఈవో విజయరామారావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న కారు

**- ఇద్దరు అక్కడిక్కడే మృతి**




కరీంనగర్,ఏప్రిల్3 : జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ –పెద్దపల్లి బైపాస్‌లో బొమ్మకల్ ఫ్లై ఓవవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదంలో కారు ఒకవైపు భాగం మొత్తం నుజ్జునుజ్జ అయ్యింది. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. మృతులను సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఎండీ అదునాన్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఇక ఎండీ అబ్రార్ కారులో నుంచి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడని పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త

**- కార్బైడ్ మామిడి పల్లను గుర్తించండి: సజ్జన్నార్**

హైదరాబాద్,ఏప్రిల్3 : మామిడిపండ్ల సీజన్ ప్రారంభం అయ్యింది. నగరంలో నోరూరించే పళ్లు కనిపిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్ రసాయనాలతో కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జానార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్–ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సజ్జనార్ సూచించారు.

# మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

**- దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్**

మంచిర్యాల,ఏప్రిల్3 : జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తు?న్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# కొమరం భీం జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**- మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి,వి.శ్రీనివాస గౌడ్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 విజన్ ఆంధ్ర : కొమరం భీం జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.శుక్రవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిద్ధిపేట శాసన సభ్యులు, మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి.జయంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్..శ్రీనివాస్ యాదవ్ , కెసిఆర్ ని కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. బీసీలకు..కుర్వ..గొల్ల కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది.. వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం 7 కోట్లలోపు నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని ఈ విషయంపై నిలదీసినట్టు పేర్కొన్నారు. యాదవులకు గొర్లు ఇస్తామని..నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేసారు. 14 రోజులకు ఒకసారి నీళ్లు వచ్చేవి..ప్రతి రోజు నీళ్లు ఇచ్చాము.రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసాము..సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసాము పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి అయింది..మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలి.దొడ్డి కొమురయ్య వర్ధంతి..జయంతి అధికారకంగా చేయాలనీ కెసిఆర్ ని కోరిన వెంటనే ఆదేశాలు జారీ చేసారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలి. కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వడం లేదు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేసింద్రు. విద్య ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదు.

# కుంటాల మండలంలో పర్యటించిన జిల్లా నాయకులు నాళం శ్రీనివాస్

- **రైతులకు అండగా నేనున్న**
- **ఇంచార్జ్ మంత్రికి విన్నపం**
- **జిల్లా అధికారూలతో మాట్లాడి నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందేదిశగా తోడుంటం**
- **రానున్న రోజుల్లో మండలన్ని అభివృద్దే పరిచే దిశగా ముందడుగు**





విజన్ ఆంధ్ర కుంటాల ఏప్రిల్ 03 : కుంటాల మండల కేంద్రంలో ఇటీవల భారీ ఇదురు గాలులతో, కురిసిన వర్షనికి కుంటాల మండలం లో దెబ్బ తిన్నపంటలను పరిశీలించిన జిల్లా నాయకులు నాళం శ్రీనివాస్, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వ్యక్తి గత సహాయకులు, పంట నష్టం వటిల్లిన మండల రైతులు అధైర్యపడొద్దని అన్నారు, వ్యవసాయ క్షేత్రం నుండే అయన జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులతో మాట్లాడగా సానుకూలంగా స్పందించన అధికారులు రెండు మూడు రోజుల్లో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారూలతో సామగ్ర సర్వే నిర్వహించి నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందే దిశగా సహకారిస్తామని చెప్పారు, మండలన్ని మరింత అభివృద్ధి పరిచే దిశగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే ముధోల్ నియోజకవర్గం శాసనసభ్యులు విట్టల్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్. మరియు, ఇంచార్జి మంత్రి,ద్రుష్టికి నష్ట పోయిన రైతన్నలకు తోడుంటామని మండలన్ని అభివృద్ధి పరిచే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు, అనంతరం అయన ప్రసిద్ధి గంచిన గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు, కుంటాలలలో ప్రతి ఏటా నిర్వహించే కుస్తి పోటీలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ చేర్మెన్ జుట్టు లక్ష్మణ్, అంబాకంటి సర్పంచ్ రాని ప్రవీణ్, వెంకుర్ మాజీ సర్పంచ్ మగ్గిడి దిగంబార్, అందకూర్ మాజీ ఎంపిటిసి మాదు,యువ నాయకులు అనిల్, రాధా కృష్ణ, సిర్యాక్ రాజేశ్వర్,నర్సయ్య, టికజీపటేల్, మదన్ మోహన్, శ్రీను,వంశీ, గజేందర్. హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**- అడ్వాకేట్ శివరామ్**




మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 3 విజన్ ఆంధ్ర : ఎన్టీఆర్ గవర్నమెంట్ డిగ్రీ మహిళ కళాశాల,మహబూబ్నగర్ యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1 మరియు 3 ఆధ్వర్యంలో టంకర, పెద్దపలుగు తాండ గ్రామశీలలో నిర్వహించిన సమ్మర్ స్పెషల్ క్యాంప్ 7 వ రోజు ఉదయం ప్రకృతివనం పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగిస్తూ గ్రామాన్ని శుభ్రపరిచారు అనంతరం ఖ.శివ చరణ్ అడ్వకేట్ చే న్యాయ చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు .ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ యమ్.లక్ష్మి ఉప సర్పంచ్ బి. వెంకటేష్ లు పాల్గొన్నారు. 7 రోజుల పాటు గ్రామంలో జరిపిన కార్యక్రమ లను వివరిస్తూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన వాలంటీర్లుకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వాలంటీర్లు చేసిన కార్యక్రమాలను అభినందిస్తూ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించాలని గ్రామ పెద్దలకు ఇతర అధికారులకు తెలిపారు యన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ యన్. మార్కండేయ, కలమ్మ, చీూా వాలంటీర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు చల్లని నీటి బాటిల్స్ పంపిణీ

**- సుశ్రుత పీపుల్స్ హాస్పిటల్ దాతృత్వం**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 విజన్ ఆంధ్ర : ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సుశ్రుత పీపుల్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చల్లని నీటి బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రతిరోజూ తీవ్ర ఎండలో పనిచేస్తున్న సిబ్బంది తమ వద్ద చల్లని నీరు నిల్వ ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ప్రతినిత్యం విధుల్లో ఉన్న సమయంలో ఉపయోగించుకునేందుకు ట్రాఫిక్ సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి , ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బంది డాక్టర్ మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య.




మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 3 విజన్ ఆంధ్ర : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని హైదరాబాద్ సంస్థానాధీశ ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ అండ కలిగిన స్థానిక భూస్వాములు, దొరల అరాచకాల నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలతో కలిసి 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారనీ బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు.. పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లోగల దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ మనుషులను వెట్టిచాకిరి చేయించడంలో వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడు దొడ్డి కొమరయ్య అన్నారు.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని దొడ్డు కొమురయ్య జీర్ణించుకోలేక ప్రజలతో కలిసి నిజమైన స్వాతంత్రం వచ్చేదాకా పోరాడిన మహనీయుడన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో పనిచేసి నిజమైన ప్రజాస్వామ్యం స్థాపించుకోవాలని ఈరోజు ప్రాణాలు అర్పించాల్సిన పనిలేదని బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు తమకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి రాజ్యాధికారం స్థాపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న పాల్గొన్నారు..

# జాతీయ ఈఎంటి దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి ఏప్రిల్ 3(విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లాలో 108 అత్యవసర అంబులెన్స్ సేవల్లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి)లకు జాతీయ ఈఎంటి దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. సత్తుపల్లిలో జరిగిన ఈ కార్యక్రమం 108 సేవల ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్, జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి, ఈఎంటీలను శాలువాలతో సత్కరించారు. వారి సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఈఎంటీలు గొల్లమండల కృష్ణ, యర్ణం అప్పారావు, కాకర్ల మాధవరావు, తేనేటి మురళీకృష్ణ పాల్గొన్నారు. 2005 ఆగస్టు 15న ప్రారంభమైన 108 అత్యవసర సేవలు అప్పటి నుంచి ఇప్పటివరకు రోగులు, క్షతగాత్రులు, కరోనా బాధితులకు నిరంతరం సేవలు అందిస్తున్నాయి. కోవిడ్ కరోనా సమయంలో ఉద్యోగులు దశలవారీగా హైదరాబాద్‌కు వెళ్లి విధులు నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించారు. గత ఏడాది కాలంలో జిల్లాలో మొత్తం 26,707 మందికి సేవలు అందించగా, అందులో రోడ్డు ప్రమాదాలు 4,146, గర్భిణీ స్త్రీలు 3,227, వైద్య కేసులు 8,695, గుండె సంబంధిత కేసులు 1,828, విషప్రయోగ కేసులు 1,353, పాము కాటు మరియు తేళ్ల కాటు కేసులు 725 నమోదయ్యాయి.

సమాచారం అందుకున్న వెంటనే క్షణాల్లో ఘటనాస్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అందించడం, ఉచిత ఆసుపత్రి సేవలు కల్పించడం, బాధితులను బాధ్యతాయుతంగా ఆసుపత్రులకు తరలించడం వంటి సేవలను ఈఎంటీలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అనేక సందర్భాల్లో గర్భిణీ స్త్రీలకు అంబులెన్స్‌లోనే ప్రసవాలు నిర్వహించి ప్రాణాలను కాపాడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ ప్రోత్సాహంతో 'గోల్డెన్ అవర్' విధానాన్ని పాటిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సేవా భావంతో ముందుకు సాగుతున్న ఈఎంటీలకు జాతీయ ఈఎంటి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్య పోరాటమే ఇండ్ల స్థలాల సాధనకు మార్గం

**- సీనియర్ జర్నలిస్ట్ టి.ఎస్. చక్రవర్తి**



ఖమ్మం, ఏప్రిల్ 03 ( విజన్ ఆంధ్ర ) : అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను ఇకపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదని, ఇది కేవలం కొందరి వ్యక్తిగత అవసరం కాదని, మొత్తం పాత్రికేయ వర్గ భద్రత, జీవన హక్కులకు సంబంధించిన కీలక అంశమని టిడబ్ల్యూజెఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ టి.ఎస్. చక్రవర్తి స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిరోజూ వెలుగులోకి తీసుకొచ్చే పాత్రికేయులకే కనీస గృహ భద్రత లేకపోవడం దురదృష్టకరమని, 'కలం పట్టే చేతులకు కనీస స్థలం కూడా దక్కకపోతే అది వ్యవస్థ వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశం అనేది ఒక్కో వ్యక్తి కోరిక కాదని, ఇది వృత్తి గౌరవాన్ని కాపాడే హక్కు పోరాటమని ఆయన పేర్కొన్నారు. గతంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం నిర్వహించిన పలు ఆందోళనలు, వినతిపత్రాల కార్యక్రమాలు, దీక్షలు, నిరసనల్లో తాను ప్రత్యక్షంగా పాల్గొన్నానని గుర్తు చేశారు. ఇటీవల నిర్వహించిన రిలే నిరాహార దీక్షల్లో ఒక రోజు పాల్గొని సంఘీభావం తెలిపినట్లు తెలిపారు. ఈ సమస్యపై గతంలో ధర్నాలు, బైక్ ర్యాలీ లు, అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రాలు అందజేయడం, పలువురు మంత్రులను కలిసి సమస్యను వివరించడం, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ నుంచి మీడియా అకాడమీ చైర్మన్ వరకు, న్యాయవర్గ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల నాయకుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. 'పదవికి రాజీనామా చేశాను, పోరాటానికి కాదు' అని స్పష్టం చేసిన టి.ఎస్. చక్రవర్తి, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తన పోరాటం చివరి వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు, మేధావులు, ప్రజాసంఘాలు, ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు కూడా ఈ డిమాండ్‌కు మద్దతుగా ముందుకు వస్తున్నాయని, ఇది క్రమంగా సామాజిక న్యాయ పోరాటంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ వ్యక్తిగత భేదాభిప్రాయాలు, యూనియన్ వేర్పాట్లు, చిన్నచిన్న విభేదాలు అన్నీ పక్కనబెట్టి 'ఇంటి స్థలం జీవన హక్కు' అనే ఒకే నినాదంతో ఐక్యంగా ముందుకు రావాలని టి.ఎస్. చక్రవర్తి పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యను జర్నలిస్టులే ఒంటరిగా మోసే రోజులు పోయాయని, ఇప్పుడు సమాజం మొత్తం ఈ న్యాయమైన డిమాండ్‌కు అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలం సాధించే వరకు ఈ ఉద్యమం ఆగదని, అవసరమైతే జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి విస్తరించేలా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాత్రికేయుల గౌరవం, జీవన భద్రత కోసం సాగుతున్న ఈ పోరాటంలో అందరూ కలిసిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సలేశ్వరం జాతర భద్రత ఏర్పాట్లను సమీక్షించిన జోగులాంబ జోన్ డి ఐ జి -ఎల్ ఎస్ చౌహాన్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 3 : భద్రత ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ను ప్రశంసించిన డిఐజి,లోయలో జాడిపడ్డ వ్యక్తిని క్షేమంగా పైకి తీసుకువచ్చినపోలీస్సిబ్బందినిప్రశంసించారు. జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్ సలేశ్వరం జాతరలో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా జోగులంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్ మాట్లాడుతూ సలేశ్వరం జాతరలో 400 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ సంప్రదించాలని,అనవసరంగా ఎవరు కూడా డీప్ ఫారెస్ట్ లోకి వెళ్ళకూడదని సూచించారు. సలేశ్వరం జాతరలో పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ విధుల పట్ల సిబ్బంది చూపుతున్న అంకితభావాన్నిప్రశంసించారు. సలేశ్వరం జాతరలో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా గురువారం రాత్రి నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ బాబు బాబుమియా కాలుజారి ప్రమాదవశాత్తు లోయలో పడిపోయారు, అక్కడే విధుల్లో ఉన్న ఎస్సై మురళి, కానిస్టేబుల్స్ ఊర్మిళ, మణికల వెంటనే గమనించి అతనిని తమ భుజాలపై మోసుకొని గట్టు పైకి తీసుకొచ్చి ఆసుపత్రిలో వైద్యం అందించడంపై కానిస్టేబుల్స్ ని ప్రశంసించారు.

# పెండ్లిమడుగు జిపిలో సిసి రోడ్లు నిర్మాణం

- **10 లక్షల ఎంపి ల్యాడ్ నిధులతో పనులు**
- **గ్రామ అంతర్గత రహదారి వ్యవస్థ పటిష్టం**
- **దిశా కమిటీ అధ్యక్షుడు అసెంబ్లీ కోఆర్డినేటర్ వద్ద నందు మండల బిజెపి అధ్యక్షుడు గౌండ్ల శివరాజ్ గౌడ్**
- **గ్రామ సర్పంచ్ పెద్ద సంతోష బుచ్చయ్య**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 03 ( విజన్ ఆంధ్ర ) : గ్రామ అంతర్గత రహదారి వ్యవస్థ పటిష్టంగా ఉంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని పెండ్లిమడుగు గ్రామ సర్పంచ్ పెద్ద సంతోష బుచ్చయ్య అన్నారు. 10 లక్షల ఎంపీ ల్యాడ్ నిధులతో సిసి రోడ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోగల పెండ్లిమడుగు గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు గౌండ్ల శివరాజ్ గౌడ్, దిశ కమిటీ అధ్యక్షుడు అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు ముఖ్య అతిథులుగా హాజరై సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దిశ కమిటీ అధ్యక్షుడు అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ గ్రామాంతర్గత రోడ్లు సవ్యంగా ఉంటే గ్రామ ఆర్థిక పురోగతి సాధిస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సిసి రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి 10 లక్షల నిధులు మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ మాజీ సర్పంచ్ కెరెల్లి బుచ్చిరెడ్డి మునగాల భోజిరెడ్డ మునగాల గోపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన డిప్యూటీ నర్సింగ్ సూపర్డెంట్ లకు క్యాపింగ్ సేర్మని...



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 3 : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న హెడ్ నర్సులకు ఇచ్చిన పదోన్నతులలో గాంధీ ఆసుపత్రి నుండి సలెహ రహీం,సరోజినీ దేవి కంటి ఆసుపత్రి నుండి వచ్చిన నాగవేణి లకు డిప్యూటీ నర్సింగ్ సూపర్డెంట్ పదోన్నతి పొందిన సందర్భంగా వారికి శుక్రవారం నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో క్యాపింగ్ సెర్మని నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, పేర్సీ సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వారిని శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. నర్సింగ్ అధికారులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించడం శుభాదాయకమని నర్సింగ్ సూపర్ డెంట్ మంజుల అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ నర్సులు పద్మ,సునీత, శ్వేత, నర్సింగ్ఆఫీసర్స్ ఎం.ఆనంద్, సరస్వతి, అనురాధ, పుష్పలత, కవిత, జ్యోతి, నిర్మల, నీలిమ, స్వప్న, అరుణ, జ్యోతి, రమా, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కమిటీ సభ్యులు సన్మానం

**- బిజెపి ప్రధాన కార్యదర్శి బోగా గోవర్ధన్**




విజన్ ఆంధ్ర కుంటాల ఏప్రిల్ 03 : మండల కేంద్రమైన కుంటాలలో ఇటీవల రజక సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన ఎల్ద గజేందర్, కాశీరాం గజేందర్ ఉపాధ్యక్షులను (బిజెపి కుంటాల మండల ప్రధాన కార్యదర్శి భోగ,గోవర్ధన్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం సోదరులు మరియు బిజెపి నాయకులు పేదరి భూమన్న శ్రీరాంపూర్ గజేందర్ సోమ రాములు భోగ గజేందర్ శంకర్. రాజు సురేష్. తదితరులు పాల్గొన్నారు

### మృతి చెందిన కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు



లింగాల గణపురం ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామంలో బాల్య మిత్రుడు జాన్ మార్క్, మాతోపాటు పదవ తరగతి వరకు చదువుకున్నాడు మాతో చదువుల్లో ఆటల్లో పోటీ తత్వం ఉండేది భార్య మిత్రునికి అనారోగ్యంతో మరణించినారు వారి కుటుంబానికి సహాయంగా 19,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. సొంత వారే కొంతమేరకు అనే నేటి రోజులలో పదవ తరగతి వరకు చదువుకున్న బాల్య మిత్రులు మరణించగా వారికి సహాయం చేసే గుణం ఉన్నందుకు బాల్య మిత్రులందరికీ గ్రామంలో ఇలాంటి వారు ఉండడం చాలా సంతోషం, ఈ రోజులలో ఎవరి మాట ఎవరు వినడం లేదు కానీ బాల్యమిత్రులు అందరూ ఒకే తాటిపై వచ్చి ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్నందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసినారు.

### మృతి చెందిన కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్



లింగాల గణపురం ఏప్రిల్ 2(విజన్ ఆంధ్ర) జనగామ ద జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి మొన్న మన గ్రామం లో చనిపోయిన ముగ్గు జాన్ మార్క కుటుంబానికి 50ఎస్త్రం బియ్యం వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో BRS పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబెర్స్ BRS పార్టీ సీనియర్ నాయకులు యువకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది

# మహనీయుల విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించండి

**- .తిమ్మాపూర్ రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి కమిటీ.**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 03,.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం, ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకున్నటువంటి ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి సభ్యులు డిమాండ్ చేశారు. జేఏసీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూగత మూడేళ్లుగా ముసుగులతో ఉండటం వల్ల ప్రజాస్వామ్య వాదులకు చాలా అవమానం జరుగుతుందని అన్నారు. ఈనెల 5 న మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రాం జయంతి సందర్బంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే ఉత్సవాలకు మండలం లోని అంబేద్కర్ వాదులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బహుజన నాయకులు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని కోరారు. విగ్రహాల ముసుగుల తొలగించే విషయం లో ఒక కార్యాచరణ రూపొందించుకుందామని జెఏసి సభ్యులు మాతంగి శంకర్,సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, కనకం రాములు పేర్కొన్నారు.ఈ సమావేశం లో సముద్రాల లక్ష్మణ్,కొయ్యడ మురళి,హరీష్,ఎల్కపల్లి లక్ష్మణ్, పొన్నాల చిరంజీవి, జె. ప్రణయ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ సాధనకు పునాది

**- మల్లి బాబు యాదవ్**



ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసు వులుబాసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు దొడ్డి కొమరయ్య 99 వ జయంతి సందర్భంగా పండితాపురం గ్రామంలో చిత్రపటానికి మల్లి బాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించి నిజాం జాగిర్దారుల బలవంతమైన వెట్టి చాకిరి నిర్మూలన కొరకు తెలంగాణ సాధన కోసం, జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కేవలం 19 ఏళ్లకే చిన్న వయసులోనే ప్రాణాలను పణంగా పెట్టి తొలి అమరవీరుడ య్యాడని, నాడు ఆయన చూపిన త్యాగం మనందరకు స్ఫూర్తి అని, అందుకే మనం తెలంగాణ స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని, దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు మేమంతా కట్టుబడి ఉన్నామని, వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, జి. రవి చింతల పెద్ద వెంకయ్య, అల్లిక బక్కయ్య, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మల్లికార్జున్ నరేష్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు

# పురాతన సూర్య దేవాలయ పునరుద్ధరణ కోసం కృషి చేస్తాం - జూపల్లి రవీందర్

**- కాకతీయుల కాలం నాటి సూర్య దేవాలయం**

**- శివాలయం అభివృద్ధి కొరకు 25 వేల విరాళం**



శాలిగౌరారం, ఏప్రిల్ 3(విజన్ ఆంధ్ర): సూర్య దేవాలయ పునరుద్ధరణ కొరకు కృషి చేస్తామని ప్రముఖ వాస్తు ప్లానర్,బిల్డర్ జూపల్లి రవీందర్ అన్నారు.శుక్రవారం రోజు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలో సుమారు 8 వందల ఏళ్ల చరిత్ర కలిగిన కాకతీయుల కాలం నాటి "పురాతన సూర్య దేవాలయాన్ని" హైకోర్టు అడ్వకేట్ వై కరుణాకర్ రెడ్డి,విశ్వ హిందూ పరిషత్ నకిరేకల్,కేతెపల్లి,శాలిగౌరారం మండలాల ప్రఖండ అధ్యక్షుడు పైళ్ల వీరమన్మథ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అతి పురాతనమైన సూర్య దేవాలయం పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే గ్రామంలోని శివాలయం అభివృద్ధి కోసం జూపల్లి రవీందర్ 25,000 (వేల రూపాయల)ఆర్థిక సహాయం ప్రకటించారు.భారతీయ సంస్కృతి, సాంప్రదాయం ప్రపంచానికి ఆదర్శమని,అలాంటి గొప్ప చారిత్రక ఆధ్యాత్మిక దేవాలయాలు శిథిలావస్థలో ఉండటం బాధాకరమని పేర్కొన్నారు.సూర్య దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు యంపల్ల పురుషోత్తం రెడ్డి, విద్యావేత్త కప్పల రమేష్, మర్రి ఉపేందర్, సామాజిక ఉద్యమకారుడు వేముల శ్రీను,ఆకారం గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మనగోటి నరేష్, దేవాలయ కమిటీ సభ్యులు వలిశెట్టి కోటయ్య, ఐతగోని గణేష్, బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శుభ శుక్రవారం సిలువ మార్గం

సత్తుపల్లి, ఏప్రియల్03(విజన్ ఆంధ్ర) : సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం వెంకటాపురంలో శుభ శుక్రవారం సందర్భంగా శుక్రవారం బహిరంగంగా సిలువ మార్గం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వాసులు భారీగా తరలివచ్చారు. విచారణ గురువులు ఫాదర్ తంబీ (సీపీపీఎస్) మాట్లాడుతూ యేసుక్రీస్తు జీవితం మానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, అపారమైన సహనం, అవధులు లేని త్యాగం వంటి విలువలను యేసు ప్రపంచానికి అందించారని తెలిపారు. శుభ శుక్రవారం యేసు మహా త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష బిడ్డలు, మరియదల సభ్యులు, యువతీ యువకులు, ఉపదేశికులు పాల్గొన్నారు. విచారణ పరిధిలోని ఆరు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సిలువ మార్గాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# BRS పార్టీ నుండి MLAగా గెలిచిన కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

***గడిచిన రెండున్నర సంవత్సరాల కాల పరిధిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం***



లింగాల గణపురం ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం లోని కళ్లెం to జీడికల్ రోడ్డు 3 నెలల్లో వేయిస్తా అన్నా కడియం శ్రీహరి మాట మరచి పోయాడు... ఇప్పటికి ఆ రోడ్డు గుంతలు గుంతలు ఉంది..ఇప్పటికైె కడియం శ్రీహరి కళ్ళు తెరువలి... కడియం శ్రీహరి ఒక వెన్ను పోటు దారుడు..ఒక ఎన్టీఆర్ ని, ఒక చంద్రబాబు నాయుడు ని, కెసిఆర్ ని మోసం చేసిన ఘనుడు... అబద్దాలు ఆడటం లో కడియం ను మించిన వాళ్ళు మన తెలంగాణ లో ఏ నాయకుడు లేడు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో 420 హామీలు ఇచ్చి.. ఆ పార్టీ ఇప్పుడు 420 గా మారి పోయింది.. 6 గ్యారంటీ లు గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కడియం శ్రీహరి తన అనుచరుల తో పాడి కౌశిక్ రెడ్డి పై చేసిన అనుచిత మైన పోస్ట్ లు,వాఖ్యలపై తీవ్రంగా కండిస్తూ సూటిగా హెచ్చరిక జారీ చేయడం జరిగింది.. BRS నాయకులను, కార్యకర్తల ను అధికార పార్టీ వారు ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదు అని,వారిని వదిలిపెట్టే ప్రస్తకే లేదు అని BRS కార్యకర్తల కు మేము అండగా ఉంటాము అని చెప్పడం జరిగింది ఈయొక్క కార్యక్రమం లో దీ=వా రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబెర్ లు, మాజీ ప్రజా ప్రతి నిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**



ఖమ్మం, ఏప్రిల్ –03 ( విజన్ ఆంధ్ర ) : దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిర స్థాయిగా నిలిచారని, వారి ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో ఎదురైన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బిసి సంఘ నాయకులు కూరాకుల నాగభూషణం, కురుమ సంఘ జిల్లా అధ్యక్షులు మాయర గంగయ్య, గౌరవ సలహాదారు చావళ్ల నాగేశ్వరరావు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, గూడె మల్లయ్య, భూక్యా శోభా నాయక్, కొరిపల్లి శ్రీనివాస్, పెల్లూరి విజయ్ కుమార్, సాదిక్ అలీ, మేకల సుగుణా రావు, చావల నాగరాజు, మూడుముంతల గంగరాజు, తమ్మారపు బ్రహ్మయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

**- కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 04(విజన్ ఆంధ్ర) : జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు.శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ ఐ ఎ ఎస్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**







ఖమ్మం, ఏప్రిల్ 3 ( విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడలిపెట్టని హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుంది. ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేటు యాజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోండి అనే తీర్పు సరైనది కాదు. అణగారిన వర్గాలు నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి. ,మైనారిటీ విద్యార్థులలే ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారని వారిని ఈ తీర్పు వల్లన మరింత వేధింపులు గురి అవుతారని ఎస్ఎఫ్ఐ పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థుల సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని, దీని వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చాలా చేయాలని, ప్రభుత్వానికి తక్షణమే ఫీజుల విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

# అమెరికా దురహంకారంతోనే ఇరాన్ పై దాడికి పాల్పడుతుంది..

**- పోటు రంగారావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వెల్లడి..**

**- అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయండి..**

**- ఏ ఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి..**




ఇల్లందు, ఏప్రిల్ 04(విజన్ ఆంధ్ర) : అమెరికా సామ్రాజ్యవాదులు, ఇజ్రాయిల్ దురహంకార కోరికలతో ఇరాన్ పై జరుపుతున్న యుద్ధ ప్రభావం వల్ల అనేక దేశాలలో గ్యాస్, ఇంధన ధరలు పెరిగిపోయి తీవ్రమైన సంక్షోభానికి గురై ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఇల్లందు పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి భవనంలో శుక్రవారం ఏఐయుకేస్ జాతీయ మహాసభల సందర్భంగా ఆహ్వాన సంఘం ఏర్పాటు సభకు జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొని ప్రజలపై ఆర్థిక భారం పడి దేశంలో అధిక ధరలు చెలరేగిపోతున్న సందర్భంలో అఖిలభారత ఐక్య రైతు జాతీయ మహాసభలు విజయవంతంగా జరుపుకొని ఈ మహాసభలను తగిన నిర్ణయాలు తీసుకొని దేశ ఆర్థిక సంక్షోభావాన్ని నిర్వారించేందుకు రైతు పోరాటాలు నిర్వహించాలని ఈ క్రమంలో రైతులకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటుందని పోటు రంగారావు తెలిపారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ మే 11,12,13 తేదీల్లో ఇల్లెందు పట్టణంలో జరిగే అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలకు దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుండి ప్రతినిధులు 300 మంది హాజరు కాబోతున్నారని మొదటిరోజు వేలాదిమంది ప్రజలతో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ఆయన తెలిపారు. ఈనాడు దేశంలో ప్రపంచంలో నెలకొన్న ప్రత్యేక రాజకీయ పరిస్థితుల్లో ఈ మహాసభలు జరపడం ఒక ప్రాధాన్యత కలిగిన విషయమని ఇందులో ఆర్థిక, రాజకీయ,సామాజిక అంశాలతో పాటు సంఘం కార్యకలాపాలు,చేపట్టిన ఉద్యమాలను,నిర్మాణాన్ని చర్చించుకొని భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకుంటామని ఆయన తెలిపారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి రాము,చిన్న చంద్రన్న, చంద్ర అరుణ తదితరులు సందేశం ఇచ్చారు. సభానంతరం ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు గుమ్మడి నరసయ్య, అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ తుమ్మలపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు చిన్న చంద్రన్న, ప్రధాన కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి, సహాయ కార్యదర్శి బి.రాము తో పాటు ప్రజాసంఘాల నాయకులు, విద్యావేత్తలు, విప్లవాభిమానులు సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బిక్షమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్,అమర్లపూడి రాము జాటోత్ కృష్ణ సిపిఎంఎల్ మాస్ లైన్ ఇల్లెందు డివిజన్ నాయకులు యాకూబ్ షావలీ,ఆర్.బోసు, పూణెం కుమార్,ఆవుల కిరణ్ ,యదళ్ళపల్లి సావిత్రి, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, బుర్ర రాఘవులు, కొమరం శాంతయ్య,శ్రీరాం కోటయ్య, మల్లెల వెంకటేశ్వర్లు,గాంధీ,బండారి సత్యం తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి.

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారికంగా ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆ మహనీయుడికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అధికారులు, కురుమ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన త్యాగం ప్రజల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటానికి ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం ట్రస్ట్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎగుర్ల అశోక్, మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, మీసా రమాదేవి, బీసీ సంఘం నాయకురాలు గుంటి స్వరూపతో పాటు కురుమ సంఘం నాయకులు, ప్రతినిధులు, పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



హనుమకొండ:జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ఆయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసనాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బట్టి శ్యాంప్రసాద్ యాదవ్, బీసీఎస్సీ ఉమ్మడి జిల్లా చైర్మన్ ప్రొఫెసర్ చిన్న మల్లయ్య, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సన్యాసి శ్రీనివాస్, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడు వేల్పుల రమేష్, కురుమ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచు ప్రభాకర్, దొడ్డి కొమురయ్య కుటుంబ సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 99వ జయంతి



లింగాల గణపురం ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని దొడ్డి కొమురయ్య 99 వ జయంతి సందర్బంగా మన లింగాల గణపురం మండలంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు చౌదరిపల్లి విజయభాస్కర్ ఎదునూరి వీరన్న పడిదె రాజశేఖర్ మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం బానిస బతుకుల విముక్తి కోసం నిజాం దొరలకు ఎదురుగా పోరాడి ప్రాణాలు అర్పించిన మహావీరులు అందులో దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు అట్టి ఉద్యమకారుని ఆశయ సాధన కోసం మనందరం పోరాడాలని వీరుని జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.

# దొడ్డి కొమరయ్య జయంతి

**మహనీయునికి ఆత్మీయ నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం**



విజన్ ఆంధ్ర కుంటాల ఏప్రిల్ 03 : కుంటాల మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి నిర్వహించరు ఈ సందర్భంగా మాజీ ఎంపిపి ఆప్కా గజ్జరాం మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య గారు తెలంగాణ రైతాంగ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. ఆయన త్యాగాలు, ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మహనీయుల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి సేవలను స్మరించుకుంటూ, సమాజ అభివృద్ధికి కృషి చేయడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూర్మ సంఘ నాయకులు ధనగారి సాయన్న, ప్యాదరి భూమన్న, ప్యాదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క దాడిలో చిన్నారికి గాయాలు

**"వీధి కుక్కల తో భయం భయం" అని ముందే చెప్పిన "విజన్ ఆంధ్ర"**

- **ప్రాణాపాయ స్థితి లో చిన్నారి**
- **ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల మొర**



నకిరేకల్ ఏప్రిల్ 3(విజన్ ఆంధ్ర ):నల్గొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీ లో పిచ్చికుక్కల స్వైర విహారం ముందే చెప్పిన విజన్ ఆంధ్ర, పట్టించుకోని అధికారులు, నాలుగు సంవత్సరాల అబ్బాయి శరత్చంద్ర పై వీధిలో ఆడుకుంటుండగా దాడి చేసిన పిచ్చి కుక్క , ఈ దాడితో చిన్నారి ముఖంపై భారీగా గాయాలు అపస్మారక స్థితిలో పడిన శరత్చంద్ర, హుటాహుటిన ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించిన నానమ్మ తాత. తీవ్ర గాయాలు అయ్యిన చిన్నారి శరత్ చంద్రకు ప్రథమ చికిత్స చేసి హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి తరలింపు కుక్కకు పిచ్చి లేచి అందరినీ కరుస్తుందని ఎవరూ పట్టించుకోవట్లేదు అని ఆవేదన చెందిన చిన్నారి శరత్చంద్ర తల్లిదండ్రులు , ఎవరికీ ఎన్నిసార్లు చెప్పిన పట్టించు కోవట్లేదు అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి వీధి కుక్కల విషయం లో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన "పున్న కైలాస్ నేత"



శాలిగౌరారం, ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర): నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డిసిసి)అధ్యక్షుడు "పున్న కైలాష్ నేత" తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన "కల్లూరి హరి కుమార్ గౌడ్-హర్షిత వివాహానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తో కలిసి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నర్సింహ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య,చామల మహేందర్ రెడ్డి, వేముల గోపీనాథ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, కల్లూరి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

- **జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 ( విజన్ ఆంధ్ర ) :**

దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య ఆశయాలు నేటికీ ప్రసంగించు కుంటున్నామని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ సందర్భంలో యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

## BRS మీూూ పాడి కౌశిక్ రెడ్డి పైన ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



లింగాల గణపురం ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలో BRS మీూూ పాడి కౌశిక్ రెడ్డి పైన చేసిన అనుచితమైన పోస్ట్ లు, వాఖ్యలు చేసిన వారి పైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు మన లింగాల ఘనపురం పోలీసుస్టేషన్ లోచౌదరి పల్లి శేఖర్ BRS పార్టీ మండల కన్వీనర్ పిర్యాదు చేయడం జరిగింది.

# ఒద్దిపేట చెక్ డ్యాం కల నెరవేరేనా

- ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ఏజెన్సీ భగీరధుడు తుమ్మల కే సాధ్యం
- భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపేనా
- ఉన్న డ్యాములను అభివృద్ధి చేయని గత పాలకులు
- హడావుడి సర్వేలు చేసి ఎలా మర్చిపోయారు
- మూడు దశాబ్దాలు గడచిపోతున్న వెలుగు చూడని చెక్ డ్యాం
- ప్రజా హితాణికి ఫారెస్ట్ భూములు అడ్డు
- గోదావరి నీరు వృధా పట్టింపు లేని ప్రభుత్వాలు
- పదివేల పంట భూములకు ఇకనైనా నీరంధించే నా..








చర్ల, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలంలోని ఒద్దిపేట చెక్ డ్యాం కోసం 22 గ్రామాల ప్రజలు మూడు దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్నారు. నాడు తెలుగు దేశం పార్టీ పాలనలో కొయ్యూరు గ్రామంలో జరిగిన భారీ బహిరంగ సభలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు, తెచ్చుకున్న తెలంగాణ ప్రభుత్వం నూతన ప్రాజెక్టులను నిర్మించే క్రమంలో గిరిజన పంట భూములకు నీరందించే వద్దిపేటను మర్చిపోయారు. ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టిన గత ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ఉపయోగపడే విధంగా ఎటువంటి ప్రాజెక్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కట్టకపోవడం శోచనీయం, పుష్కలమైన వనరులు ఉండి ప్రభుత్వం తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని తెలిసి కూడా ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం మాత్రం గిరిజన పేద ప్రజల కు కలగా మిగిలిపోయింది
నేటికీ అది అమలుకు నోచుకోకుండా పోయింది .

### ఏజెన్సీ గిరిపుత్రుల కల వద్దిపేట చెక్ డ్యాం

అటవీ ప్రాంతంలో జీవనం సాగించే గిరిజనులకు ఒద్దిపేట చెక్ డ్యాం ఒక కలగానే మిగిలిపోయింది సుమారు పది వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే ఒద్దిపేట చెక్ డ్యాం కోసం ఇరవై రెండు గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసినా ఫలితం దక్కకపోగ వద్దిపేట చెక్ డ్యాం ఊసే మర్చిపోతున్నారు, పాలకులు మారిన ఒద్ది పేట చెక్ డ్యాం నిర్మాణం ఎలక్షన్లకే గుర్తొస్తుంది,

### ప్రజాహితం కానీ ఫారెస్ట్ భూములు ఎందుకు

ఒద్దిపేట చెక్ డ్యాం కు రిజర్వ్ ఫారెస్ట్ ఆటంకం ఏర్పడిందని ఒద్దిపేట చెక్ డ్యాం సర్వేలు చేసి ఫారెస్ట్ భూమి అడ్డొస్తుందంటూ నిర్మాణానికి అవకాశాలు లేవంటూ నాటి నుండి నేటి వరకు కాలం గడిపెస్తున్నారు, ప్రజాహితం కానీ ఫారెస్ట్ భూములు ఎవరికోసం అని ఏజెన్సీ ప్రాంతంలోని అటవీ భూముల మీద ఆధారపడే గిరిజనులకు కూడా ఫారెస్ట్ భూముల ద్వారా చెక్ డ్యాం ,కాల్వ నిర్మాణం జరగడానికి జాప్యం చేస్తున్నారంటే అది పాలకుల నిర్లక్ష్యమే అని స్పష్టంగా అర్థమవుతుంది

### ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి సరఫరా చేస్తామని మాటలు ఇచ్చి మరిచారు

తాలిపేరు ప్రాజెక్టు వద్ద ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు సరఫరా చేస్తామని చెప్పి తూతూ మంత్రంగా సర్వే చేసి నాటి ప్రభుత్వం చేతులు దులుపుకున్నారు. స్వరాష్ట్రంలో కూడా ఏజెన్సీ ప్రాంతం వాసులకు ప్రాజెక్ట్ ల విషయంలో అన్యాయం జరిగిందని చెప్పవచ్చు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం భద్రాద్రి జిల్లాలోని ఉన్న ప్రాజెక్టుల అభివృద్ధిని పదేళ్ల కాలంలో పట్టించుకోలేదు కానీ నూతన ప్రాజెక్టులపై చూపిన చొరవ ఉన్న ప్రాజెక్టులపై చూపకపోవడం చాలా బాధాకరమని ఏజెన్సీలోని గిరిజన సంఘాలు ఆవేదన వ్యక్తం చూస్తున్నాయి

### ఈ ప్రాజెక్టు నిర్మాణం ఏజెన్సీ అపర భగీరధుడు తుమ్మలకే సాధ్యం

రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గం రహదారుల విషయంలో ఎంతటి అభివృద్ధి చేసి చూపించారో అందరికీ తెలిసిందే చర్ల మండలానికి డబల్ రోడ్డు వంటి రహదారి ఏర్పడింది అంటే అది తుమ్మల పుణ్యమే ,భద్రాచలం నుంచి చర్ల మండలానికి రాకపోకలు చేయాలంటే ఎన్ని అవస్థలు పడ్డారు అనేది ఈ ప్రాంతం వాసులకే బాగా తెలుసు అటువంటి రహదారులను పది కాలాలపాటు చెక్కు చెదరకుండా నిర్మాణం చేసి తుమ్మల అంటే ఇది అని చెప్పుకునే విధంగా అభివృద్ధి పరిచిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏజెన్సీ ప్రాంతంలోని పేద గిరిజన వాసులకు అభివృద్ధి ప్రదాతగా చిరస్మరణీయుడు , పార్టీలు మారిన పదవులు దక్కిన దక్కకపోయినా భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మనిషిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత, జౌళి శాఖల మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు చర్ల మండల ప్రజలకు కోరిక నెరవేర్చే తరుణం రానే వచ్చింది. ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చేపట్టగలిగె సామర్థ్యం తెగువ వున్న ఒకే ఒక్క ఏజెన్సీ సుపరిచిత వ్యక్తి ఏజెన్సీ ఆపద్బాంధవుడు తుమ్మల నాగేశ్వరరావు అని ప్రజలు దృఢంగా నమ్ముతున్నారు. ఇప్పటికైనా తుమ్మల నాగేశ్వరరావు వద్దిపేట చెక్ డ్యాం విషయంలో జోక్యం చేసుకుని ఏడు వేల బంజరు భూములను సస్యశ్యామలం చేసేందుకు చెక్ డ్యాం, లేదా ఎత్తిపోతల పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు చెందిన బీడు భూములను సాగులోకి తెచ్చేందుకు కృషి చేయాలని చర్ల మండలంలోనీ ఇరవై రెండు ఏజెన్సీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎన్ని ఆటంకాలు ఉన్నా అంతర్రాష్ట్ర ల సమస్య అయినప్పటికీ తుమ్మల తలుచుకుంటే ఇది సాధ్యమే అవుతుంది.

### నలుగురు మంత్రులు ఉన్న ఏజెన్సీ అభివృద్ధి శూన్యం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రుల ఉండి శాఖా పరమైన మంత్రిగా భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉండి వారి నోటీసులో ఈ ఒద్ది పేట చెక్ డ్యాం వివరాలు ఉన్నాయా లేక ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి లో భాగంగా ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ చెక్ డ్యాం ప్రస్తావన తెలియదా , అని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు, చతిస్గడ్ రాష్ట్రానికి చెరువలో ఉన్న మారుమూల ప్రాంతమైన చర్ల మండలం లోని ఒద్ది పేట గ్రామంలో ఈ చెక్ డ్యాం నిర్మాణం జరిగితే ఏజెన్సీ గిరిజన గ్రామాల ప్రజలు వ్యవసాయం మరింత సుగుమం అయ్యే అవకాశం ఉంది.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా సహకరించండి

- **ఫార్మేషన్ రోడ్లు నిర్మించడానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి**
- **10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు నిర్మాణం**
- **20 లక్షల నిధులతో మహిళా సమైక్య భవనం, అంగన్వాడి వర్క్ షెడ్ నిర్మాణం**
- **99 రోజుల ప్రజా పాలన పథకం పై గ్రామ సభలో సమీక్ష**
- **పీరంపల్లి గ్రామ సర్పంచ్ బావనోల్ల గురువారెడ్డి**





వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 02 ( విజన్ ఆంధ్ర ) : గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యత నాది అని పీరంపల్లి గ్రామ సర్పంచ్ భావనోల్ల గురువారెడ్డి అన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించకుండా సహకరించండి అని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోగల పీరంపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన పథకం పై గ్రామసభలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కాకముందే రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫార్మేషన్ రోడ్లు నిర్మాణానికి తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు ప్రజలు గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మహిళా సమైక్య భవనం, మరో 10 లక్షల నిధులతో అంగన్వాడి వర్క్ షెడ్ నిర్మాణం పనులు గ్రామ కంఠం భూమి సర్వే నంబర్ 31 లో కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు మన్మారి పెంటయ్య ఇంటి నుండి బండెన్నోల్ల రామ్ రడ్డి ఇంటి వరకు సుమారు 200 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. పులుసుమామిడి గేటు నుండి పీరంపల్లి ప్రాథమిక పాఠశాల వరకు ప్రజలసౌకర్యార్థం జిపి నిధులతో రోడ్డుపై పడిన గుంతలను చిప్స్ తో పూడుస్తామని స్పష్టం చేశారు. రెండు ఓపెన్ వెల్ డ్రైనేజీల నిర్మాణం చేపడతామని ఆయన చెప్పారు. పూలపల్లి రాములు ఇంటి నుండి వడ్డే రమేష్ భూమి వరకు డ్రైనేజీ, కల్వర్ట్, కురువ మల్లయ్య ఇంటి నుండి సోలార్ ప్లాంట్ వరకు ఓపెన్ డ్రైనేజీల నిర్మాణం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సభలో ఉప సర్పంచ్ మాసనోల్ల సురేష్, పంచాయతీ కార్యదర్శి రుక్మిణి, ప్రత్యేక అధికారి, వార్డు మెంబర్లు, మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యమ్మ, ప్రధానోపాధ్యాయులు, జిపి సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాలకు స్ఫూర్తి దొడ్డి కొమ్మురయ్య

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ఏప్రిల్03(విజన్ ఆంధ్ర): దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి విప్లవ వీరుడు అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భూక్తి, విముక్తి కోసం ప్రజల్లో స్ఫూర్తి నింపారని అన్నారు. సాయుధ పోరాటంలో కొమురయ్య వీర మరణం పొందడంతో గ్రామల్లోని ప్రజల్లో చైతన్యం కలిగి, తెలంగాణ ఉద్యమాలకు నిజాం పాలనపై పోరా టాలు కొనసాగించడానికి స్ఫూర్తిగా దొడ్డి కొమురయ్య నిలిచార న్నారు. అనంతరం జిల్లాలోని వివిధ బిసిసంఘాల నాయ కులు దొడ్డి కొమురమ్య చిత్రపటానికి పూలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీబీసీడీవో యం. లక్ష్మీనర్సింహ రావు,ఏ బీసీడీవో రవింధర్, జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు డి.మల్లి కాంబ, జె. మల్లేష్,కె. రమేష్,యస్. అంజనే యులు, వి.చక్రపాణి, యం.సాంబయ్య,పి.హరీష్, బి.వెంకయ్య, మల్లయ్య, యన్. కుమారస్వామి, సిహెచ్. వీరస్వామి,గోప ఫందర్ జిల్లా అధ్యక్షులు కె. పరుశరాములు,మేకల సమ్మయ్య,ఎం కృష్ణమూర్తి ,డి సిద్దయ్య గౌడ్ , యం.శ్రీనివాస్, కె. మధుసుధన్, ఎన్. సోమ య్య, బి.సిద్దులు, వివిధ బిసి కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.